

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 16 | ఆగస్టు | 2025 | పేజీలు : 20


ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా

# ప్రభుత్వ పాలన

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ సంబరాలు

ఉత్సాహభరితంగా చిన్నారులసాంస్కృతిక ప్రదర్శనలు

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు, సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క



ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 15 మేజర్ న్యూస్..

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 15 (మేజర్ న్యూస్): ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు, సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క మిగతా 2లో..

దేశానికే ఆదర్శం

# తెలంగాణ

రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం

2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం

రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 15, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మిగతా 2లో..

# అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రైజింగ్

అన్నదాతల సంక్షేమానికి 1 లక్ష 13 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం

సంక్షేమ పథకాల ఫలాలను క్షేత్ర స్థాయిలో అర్హులైన నిరుపేదలను గుర్తించి అందిస్తున్నాం

జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి కృషి

పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 15, మేజర్ న్యూస్: అభివృద్ధి పనులు చేపడుతూ , సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాలకు చేరేలా చేయడమే ప్రజా పాలన లక్ష్యమని పర్యావరణ , అటవీ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం హనుమకొండ పోలీస్ మిగతా 8లో..

## ఉట్ల పండుగకు వేళాయే...!

నేడు శ్రీ కృష్ణ జన్మాష్టమి



5 లో

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినప్రభుత్వ విప్

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 79వస్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 15, మేజర్ న్యూస్( సూర్య):

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 15, మేజర్ న్యూస్( సూర్య): మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ మిగతా 6లో..

## రాష్ట్రం సంక్షోభం నుండి సంక్షేమం వైపు పరుగులు



ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారు

ప్రజలు మెచ్చే విధంగా కాళేశ్వరం పుష్కరాల నిర్వహణ

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

విద్య వైద్యం రంగంపై ప్రత్యేక దృష్టి

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో

రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 15 మేజర్ న్యూస్: రాష్ట్రం సంక్షోభం నుండి సంక్షేమం వైపు అడుగులు వేస్తుందని ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 6లో..

# సమగ్రాభివృద్ధే లక్ష్యం

ప్రజా ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివి

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 15, మేజర్ న్యూస్, సమగ్రాభివృద్దే లక్ష్యమని, ప్రజా ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివని ఆలేరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక ధర్మకంచ మిగతా 8లో..





## ఘోర రోడ్డు ప్రమాదం

3 లో



ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా

# ప్రభుత్వ పాలన

**ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు**

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు, సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క**

మొదటి పేజీ తరువాయి..

అన్నారు. జిల్లా కేం ద్రంలోని తంగేడు మైదానంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలు అట్టహాసంగా, పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు, సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వేడుకలకు విచ్చేసిన చిందం రాజా మల్లు స్వాతంత్ర సమరయోధునికి మంత్రి సన్మానించారు. ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. డిఆర్ డిఏ ద్వారా మహిళ సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాలు 492 సంఘాలకు, 31 కోట్ల 50లక్షల చెక్కును జిల్లా సమాఖ్య సభ్యులకు మంత్రి అందచేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా ఇద్దరు లబ్ధిదారులకు కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు. 10వ తరగతి, ఇంటర్ లో టాపర్లుగా నిలిచిన 4 విద్యార్థులకు 10 వేల చొప్పున బహుమానం అందించారు. మెప్మా క్రింద 148 స్వయం సహాయక మహిళా సంఘాలకు 17 కోట్ల 36 లక్షల 98 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వ్యవసాయ, ఉద్యానవ పట్టు పరిశ్రమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, గృహ నిర్మాణ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సందర్శించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు ఎస్పి సదానందం, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఎస్ ఎస్ టి యు వైస్ చాన్సలర్, గ్రంథాల సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, వెంకటేశ్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, జిల్లా లోని అన్ని కార్యాలయల సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# దేశానికే ఆదర్శం తెలంగాణ

**20 మాసాలలో 200 కోట్ల కు పైగా ఉచిత ప్రయాణాలు జరిగాయి**

**25లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం**

**9 రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా కింద అందించాం**

**రానున్న ఐదేళ్లో నాలుగు వేల కోట్ల ఖర్చు చేసి పరిశ్రమలను స్థాపించబోతున్నాం**

**రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

మొదటి పేజీ తరువాయి..

మైదానంలో 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇరువై నెలల క్రితం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం యువత, మహిళలు, రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి , సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్లుతుందని పేర్కొన్నారు. ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని , 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలన్న ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్లుతుందన్నారు. మొతటి సంవత్సరంలో 2 1 వేల 5 00 కోట్ల వడ్డ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. 20 మాసాలలో 200 కోట్ల కు పైగా ఉచిత ప్రయాణాలు జరిగాయని, ఆర్టిసికి దాదాపు ఏడు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించిందని అన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆడ బిడ్డలకు ఆర్థిక భారం తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి రైతే వెన్నముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో రెండు లక్షల రూపాయల చొప్పున రుణ మాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామన్నారు. కేవలం ఎనిమిది నెలల్లో 25 లక్షల మంది రైతులు సుమారు 21 వేల కోట్ల రూపాయలను రుణ మాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నామని తెలిపారు. తెలంగాణ చరిత్రలోనే 9 రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా కింద అందించామని పేర్కొన్నారు. ఈ ఏడాది వానాకా లంలో , యాసంగి సీజన్ లో 8 వేల కోట్ల రూపాయల విలువ చేసే ఒక కోటి 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఏడాదిన్నర లోపు రైతుల సంక్షేమానికి 1 లక్ష 4 వేల కోట్లు ఖర్చు చేసిన రైతన్న ప్రభుత్వమన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఇందిరమ్మ ప్రభుత్వం 2026 డిసెంబర్ లోగ పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుందన్నారు. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులను ఇవ్వడంతో పాటు 17 లక్షల మంది పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రతి నెలా మూడు కోట్ల పది లక్షల మందికి రెండు లక్షల 20 మాసాల కాలంలోనే 60 వేల మందికి పైగా ఉద్యోగ నియామక పత్రాలను అందచేసినట్లు తెలిపారు. తెలంగాణ ను పెట్టుబడులకు నిలయంగా మార్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్లుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను సాధించుకోగలిగామన్నారు. తెలంగాణ లో సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల సమస్యలను పరిష్కరించేందకు రూపొందించిన ఎంఎస్ఎంఈ పాలసి 2024 మేరకు రానున్న ఐదళ్లలో సుమారు నాలుగు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పరిశ్రమలను స్థాపించబోతున్నట్లు తెలిపారు. సకల సౌకర్యాలతో 15 వేల 600 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టమన్నారు. ప్రతి శాసన సభ నియోజకవర్గానికి 3,500 చొప్పున 22 వేల 500 కోట్ల రూపాయలతో 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. 4,100 కోట్ల రూపాయలతో వరంగల్ పట్టణంలో ఏర్పాటు చేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను త్వరలో ప్రారంభించ బోతున్నామన్నారు. వరంగల్ ప్రజల ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కాబోతుందని, విమానా శ్రయ భూసేకరణ కు ప్ర భుత్వం 205 కోట్ల రూపాయలను విడుదల చేసిన ట్లు తెలిపారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపి కడియం కావ్య , నగర మేయర్ గుండు సుధారాణి , ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య , ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇగనాల వెంకట్రాంరెడ్డి , డిసిసి అంకిత్ కుమార్ లతో కలిసి స్వాతంత్ర సమర యోధులను స న్మానించారు. ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రా లు అందించారు. దేశభక్తి ఉట్టి పడేలా విద్యార్థులచే నిర్వ హించిన సాంస్కృతిక ప్రదర్శనలు అహుతులను ఆలరింప చేశాయి. అనం తరం వివిధ ప్రభుత్వ శాఖ ల ద్వారా అమలవుతున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలియ చేస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి సందర్శించారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.









# ఘోర రోడ్డు ప్రమాదం



రాయపర్తి ఆగస్టు 15 మేజర్ న్యూస్ సూర్య : స్వాతంత్ర దినోత్సవం వేడుకలను జరుపుకుంటూ ప్రజలంతా పండగ చేసుకుంటున్న వేల ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది ఆర్టిసి బస్సును ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ బలంగా ఢీకొనడంతో బస్సులో ఉన్న డ్రైవర్ మృతి చెంది కండక్టర్ తో పాటు ప్రయాణికులకు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం మండలంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి మైలారం శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలో చోటు చేసుకుంది స్థానికులు ప్రత్యక్ష సాక్షుల పోలీసుల వివరాలు ప్రకారం 44 మంది ప్రయాణికులతో కలిసి వరంగల్ నుండి తొర్రూర్ వైపు వస్తున్న ఖమ్మం డిపోకు చెందిన ఆర్టిసి బస్సు మండలంలోని మైలారం శివారు ఎస్సారెస్సి కెనాల్ సమీపానికి రాగానే తొర్రూర్ నుండి వరంగల్ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ ఆర్టిసి బస్సును బలంగా ఢీకొట్టింది దీంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న డ్రైవర్ కృష్ణయ్య ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందగా ముందు భాగంలో ఉన్న సుమారు 25 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి కంటైనర్ లారీ డ్రైవర్ లారీ క్యాబిన్ లో ఇరుక్కుపోయాడు విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని జెసిబి సహాయంతో లారీలో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటకు తీశారు క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు ఇందులో కొంతమంది ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది కాగా ప్రమాదానికి గురైన ప్రయాణికుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది ఈ సంఘటనతో



**ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంటైనర్ లారీ... డ్రైవర్ మృతి**

**తీవ్ర గాయాల పాలైన ప్రయాణికులు**

**క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన పోలీసులు**

**లారీలో ఇరుక్కుపోయిన డ్రైవర్ జెసిబి సాయంతో బయటకు తీసిన పోలీసులు**

**రెండు కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు**



రోడ్డుపై సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు ఎస్సై రాజేంద్ర ఆధ్వర్యంలో జెసిబి క్రేన్ సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

ఆర్టీసీ బస్సును కంటైనర్ లారీ ఢీకొని ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయని తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచించారు ఆమె వెంట జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్,ఏసిపి నర్సయ్య, సీఐ శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటో హమ్యా నాయక్,మాజి టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్యాణ్,తదితరులు ఉన్నారు.





# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వరంగల్ ఆగస్ట్ 15 మేజర్ న్యూస్ (సూర్య)79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు.ఖిలా వరంగల్ మండలం శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శారదా బాయి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా బాయి మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు వారి జీవితాలను త్యాగం చేసి మనదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టారన్నారు .కార్యక్ర మంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.





## విద్యుత్ షాక్ తగిలి విద్యార్థినికి గాయాలు

**జెండాకు కాగితాలు అంటిస్తుండగా ప్రమాదం**

**తప్పిన ప్రాణాపాయం**

చిట్యాల, ఆగస్టు 15 మేజర్ న్యూస్: స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో జాతీయ జెండాకు కాగితాలు అంటిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో విద్యార్థినికి గాయాలైన ఘటన శుక్రవారం జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో జరిగింది. చిట్యాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని దైనంపల్లి సిరి పాఠశాలలో ఉదయం స్వాతంత్రదినోత్సవ సందర్భంగా జాతీయ జెండాకు కాగితాలను అతికిస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగలడంతో విద్యార్థినికి గాయాలైన ఘటన శుక్రవారం జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో జరిగింది. చిట్యాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని దైనంపల్లి సిరి పాఠశాలలో ఉదయం స్వాతంత్రదినోత్సవ సందర్భంగా జాతీయ జెండాకు కాగితాలను అతికిస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలింది. గమనించిన ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి, ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. సమాచారం తెలియగానే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని సిరిని తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్ పరామర్శించి విద్యుత్ షాక్ కు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. బాలికకు చికిత్స అందించిన వైద్యులు చేతులకు స్వల్ప గాయాలు అయినాయని, మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉందని తెలియడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.

## పోలీస్ సేవ పథకం అందుకున్న మాధవరెడ్డి



గీసుగొండ ఆగస్ట్ 15 మేజర్ న్యూస్ (సూర్య): 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గీసుగొండకు చెందిన డి.మాధవరెడ్డి పోలీస్ పరేడ్ గ్రౌండ్లో మంత్రి కొండా సురేఖ చేతులమీదుగా తెలంగాణ పోలీస్ సేవ పథకాన్ని అందుకున్నారు. తనకు అవార్డు రావడానికి కృషి చేసిన అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు అందజేత



కాటారం, ఆగస్టు 15, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ధర్మరాజ్ ఫౌండేషన్ సహకారంతో కంపెనీ ప్రతినిధి మొగిలి అధ్యక్షతన, శ్రీ రాజరాజేశ్వరి అగ్రిమాల్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని నాణ్యమైన విద్యను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ అధ్యక్షులు కవ్వాల చంద్రశేఖర్, చీమల రాజయ్య, ప్రధానోపాధ్యాయులు బి రవీందర్ , కొట్టే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నాకున్న జెండా,ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే






**రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది**

**రాష్ట్రంలో అమలవుతున్న ఒక్కో పథకం ఒక్కో చరిత్ర**

**మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు15,మేజర్ న్యూస్(సూర్య):తనకున్న జెండా,ఎజెండా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొనిశుక్రవారంజనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెల్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మూడు రంగుల జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.అనంతరం నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు రేయిన్ కోట్ లను, మహిళలకు తడి, పొడి చెత్త బుట్టలను పంపిణి చేశారు. ఈ సందర్బంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ఎంతో గొప్పగా పండగ వాతావరణంలో ప్రజలందరూ నిర్వహించుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత దేశం గొప్ప దేశమని దేశానికి స్వాతంత్రం వచ్చి 78ఏళ్ళు పూర్తి చేసుకొని 79ఏటా అడుగుపెట్టామన్నారు. గడిచిన 78ఏళ్లలో ప్రపంచంలో భారత దేశం ఒక బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందని, ఎంతో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు.శాస్త్ర, సాంకేతిక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు.మన దేశం వివిధ రకాల సంస్కృతి, సంప్రదాయాలు, బాషలతో ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని వెల్లడించారు.భారతదేశం ఇప్పటికి భిన్నత్వంలో ఏకత్వంగా ఉండగలుగుతుందంటే దానికి కారణం రాజ్యాంగం మాత్రమేనని తెలిపారు. కానీ గడిచిన కొన్ని సంవత్సరాలుగా పాలకులు రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నారని, రాజ్యాంగ మూలసూత్రాలను దెబ్బతిసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారి నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటేనే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని స్పష్టం చేశారు. ఇటీవల లోక్ సభలో రాహుల్ గాంధీ ఓట్ చోరీ అంశాన్ని లేవనేత్తారని అన్నారు. బీహార్ రాష్ట్రంలో ఓటర్ల సవరణ పేరుతో 65లక్షల మంది ఓటర్లను తొలగించారని ఎందుకు తొలగించారని సుప్రీం కోర్ట్ అడిగితే ఎలక్షన్ కమిషన్ దగ్గర సమాధానం లేదని అన్నారు. దీన్ని బట్టి చూస్తే రాజ్యాంగానికి ఎలాంటి ముప్పు ఉందో ప్రజలు గమనించాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలందరూ తోడ్పాటు అందించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నిష్పక్ష పాతంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు.నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కొంత మంది పని గట్టుకొని చేసే విమర్శలను పట్టించుకోనని అన్నారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో 900కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కాలువలు మరమ్మత్తులు చేయడం ద్వారా ఘనపూర్ నుండి నవాబ్ పేట వరకు అలాగే అశ్వరావుపల్లి నుండి జీడికల్ చెరువు వరకు సాగు నీరు తీసుకురాగలిగాన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. గతంలో రిజర్వాయర్లను, కాలువలను ఎవరు పట్టించుకోలేదని విమర్శించారు.మరోపక్క రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లోనే 9వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించడం, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లు ఒక్కో పథకం ఒక్కో చరిత్ర గా నిలుస్తున్నాయని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలందరూ రాజకీయాలు పక్కన పెట్టి నియోజకవర్గ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు 55కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని అతి త్వరలోనే మంజూరు వస్తుందని అన్నారు. రాష్ట్రంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలపడమే తన లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల ఛైర్మెన్ మారు జోడు రాంబాబు, మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చేపూరి చిరంజీవి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు,మున్సిపల్ కమిషనర్ రాధా కృష్ణ,మార్కెట్ వైస్ ఛైర్మన్ నూకల ఐలయ్య, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,సీనియర్ జిల్లా నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

### తహసిల్దార్ నాగరాజు

కాటారం, ఆగస్టు 15, మేజర్ సూర్య న్యూస్: దేశ స్వాతంత్ర పోరాటంలో ఎందరో మహానుభావులు చేసిన త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని కాటారం తహసిల్దార్ నాగరాజు అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల కు పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్ గౌడ్, ఆర్ ఐ వెంకన్న,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ఎంప్లాయ్ అవార్డ్ అందుకున్న ఈ రాఘవులు



వెంకటాపురంనూగూరు ఆగస్ట్ 15 మేజర్ న్యూస్: సూర్య 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎం పి హెచ్ ఎ నూగూరు ఏ ఏ ఎం గా విధులు నిర్వహిస్తున ఈ రాఘవులు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును ఐటీడీఏ ఏటూర్ నాగారం చిత్ర మిశ్రా చేతు లమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగినది.

## మాంటిసోరి పాఠశాలలో స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలు



కాటారం, ఆగస్టు 15, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని మాంటిసోరి పాఠశాలలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో విద్యార్థులు పరేడ్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విశిష్ట అతిథులకు, తల్లిదండ్రులకు ఘన స్వాగతం పలికారు. వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, స్వాతంత్ర సమరయోధుల వేషధారణతో కన్నుల పండగ అధ్యంతం అలరించారు. పాఠశాల డైరెక్టర్ కామిడీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి భారతదేశం సైన్స్ అండ్ టెక్నాలజీ, అంతరిక్ష అన్వేషణ వంటి రంగాల్లో అద్భుతమైన పురోగతిని సాధిస్తుందన్నారు. మన దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, సునీష్, ధన్య , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉట్ల పండుగకు వేళాయే...!

## నేడు శ్రీ కృష్ణ జన్మాష్టమి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 15, మేజర్ న్యూస్, శ్రీ కృష్ణ జన్మాష్టమిని ఉమ్మడి జిల్లాలోని ప్రజలు శనివారం ఘనంగా జరుపుకోనున్నారు. కన్నయ్య పుట్టిన రోజు సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయనున్నారు. మధుసూదనుడికి ప్రీతికరమైన ఆటుకులు, బెల్లం , వెన్న వంటి వాటితో 108 రకాలతో నైవేద్యాలు పెడతారు. భక్తులు ఉపవాసం పాటిస్తారు. పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం శ్రీ కృష్ణున్ని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పండ్లు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు , మీగడ స్వామికి నైవేద్యం పెడతారు. ఊయల కట్టి అందులో శ్రీ కృష్ణ విగ్రహాన్ని పెట్టి ఊపుతూ రక రకాల పాటలు, కీర్తనలు ఆలపిస్తారు. ప్రతి ఇంటి తల్లులు తమ పిల్లలకు చిన్న కృష్ణుడు , గోపికా వేషంలో అలంకరించి మురిసి పోతారు. పలు ప్రాంతాల్లో ఉట్టి కొట్టి కార్యక్రమాలు చేపడుతారు. యువత ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొడతారు. అందుకే ఈ పండుగను ఉట్ల పండుగ అని కూడా పిలుస్తారు. జన్మాష్టమి వేడుకలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో పూజలతో పాటు ఉయ్యాల సేవలను నిర్వహించనున్నారు.



# మురిసిన మువ్వన్నెల జెండా



## ఎందరో యోధులు, మేధావులు చేసిన పోరాట ఫలం స్వాతంత్ర్యం

వర్ధన్నపేట ఆగస్టు 15 మేజర్ న్యూస్ సూర్య : భారతీయతను బాధ్యతగా ఇచ్చింది నిన్నటి తరం.. భారతీయతను నేటితరం బలంగా మార్చుకుందామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే నాగరాజు వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ,దేశానికి తలమానికంగా మన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీర్చిదిద్దుకునే మహా యజ్ఞంలో ప్రజలంతా కలిసి రావాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ



శుభాకాంక్షలు తెలియజేసారు. పరాయి పాలన నుంచి దాస్య శృంఖలాలను తెంచుకుని, స్వేచ్ఛా వాయువులతో భరతమాత స్వయంపాలన దిశగా అడుగులేసి 79 ఏళ్లు గడిపోయాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన బలిదానాలు, త్యాగాల చరిత్రను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరాన్ని నిరాయుధ, శాంతియుత పద్ధతిలో మహాత్మాగాంధీ నడిపారని కొనియాడారు.ఎందరో యోధులు, మేధావులు చేసిన పోరాట ఫలం స్వాతంత్ర్యం. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ విశిష్టత. ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్న ఈ ప్రత్యేకతను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. అన్ని వర్గాలను కలుపుకొని వెళ్తూ..సోదరభావంతో మెలుగుదాం. దేశ ఐక్యతను ఇనుమడింపజేద్దాం. భారతీయతను బాధ్యతగా ఇచ్చింది నిన్నటి తరం. భారతీయతను బలంగా మార్చుకున్నది నేటితరం. భరత జాతి గౌరాన్ని పెంచేలా పని చేద్దాం.. మువ్వెన్నెల జెండాను సగౌరవంగా ఎగరేద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కేఆర్ దిలీప్ రాజ్ గారు, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయంలో......**

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరమణ, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ విజయసాగర్ , వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ లో ఏసిపి అంబటి నరసయ్య, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ శ్రీధర్, సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్ టి ఓ సదానందంలు జాతీయ జెండా ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క



ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 15 (మేజర్ న్యూస్): ములుగు మంత్రి క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అధికారులకు, సిబ్బంది, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఏకశిలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




వర్ధన్నపేట ఆగస్టు 15 మేజర్ న్యూస్ సూర్య: ఎందరో సమరయోధుల పోరాట ఫలితమే భారత స్వాతంత్ర్యమని ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి అన్నారు. ఐనవోలు మండలంలోని ఖమ్మం హైవేపై గల ఏకశిల ఇ టెక్నో పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడారు. స్వాతంత్ర్యం అనేది ఒక్కరోజులో వచ్చింది కాదని, అది ప్రాణ త్యాగానికైనా వెనుకాడకుండా ఎన్నో సంవత్సరాల పాటు సాగిన అకుంఠిత దీక్ష అని వ్యాఖ్యానించారు. వారి ఆశయాలను నేటితరం విద్యార్థులు, యువకులు కొనసాగించాలని ఆకాక్షించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకల్లో ప్రిన్సిపాల్ ఎండి. బాబా, వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్





ప్రముఖులు, తదితరులు. ఉన్నారు.




మొదటి పేజీ తరువాయి..

సందర్భంగా ఘనంగా వేడుక లు జరిగాయి. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ జెండా ను ప్రభుత్వ విప్, రామచంద్రనాయక్ ఆవిష్కరించారు.ఈ ఆకార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందరావు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టొప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్ పాల్గొన్నారు జిల్లా అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, పుర

# రాష్ట్రం సంక్షోభం నుండి సంక్షేమం వైపు పరుగులు

మొదటి పేజీ తరువాయి..

ముందుకు వెళ్తున్నారని రాష్ట్ర ట్రై కార్ ఛైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని డా బీఆర్ అంబేడ్కర్ క్రీడా మైదానంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి గా హాజరైన ఆయన పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పండుగ రోజని, మన దేశ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి సగర్వంగా మువ్వన్నెల జెండా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని అన్నారు. ఈ రోజు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగ ఫలమని, సుధీర్ఘ పోరాటాల ఫలితం ఈ స్వాతంత్ర్యం అన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలకు వెలకట్టలేని బహుమతి ఈ స్వాతంత్ర్యం, అటువంటి మహానీయులందరి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన మహనీయుల స్పూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ధరణిస్థానంలో రెవిన్యూ పరిపాలనలో సురక్షిత, వినూతనమైన అత్యాధునిక ఆన్లైన్ పోర్టల్ భూ భారతి ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా 223 గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించామని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం చేపట్టాం. మొదటిదశలో ఇంటి స్థలం ఉన్న నిరుపేదలను ప్రామాణికంగా తీసుకుని 5 లక్షల రూపాయలతో





ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని రైతు భరోసా మొత్తాన్ని ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచడంతో పాటు తొలకరి ప్రారంభంలోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసి రైతులకు వెన్నుదన్నుగా నిలవడంతో రైతాంగంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయని కొత్త రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం అందించిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కాలేశ్వరం పుష్కరాల నిర్వహణ ప్రజలు మెచ్చే విధంగా కొనసాగిందని అన్నారు. మంజూరు చేశామన్నారు గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాధులు పెంపుకు చేపట్టిన ఈ పథకానికి 28 కోట్ల రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 5 కోట్ల 30 లక్షలు మంజూరు చేశాం. చి ట్యాల, టేకుమట్ల, మొ గుళ్లపల్లి మండలాల్లో మిర్చి పండించే 381 మహిళా రైతులకు 3 లక్షల మంజూ రుతో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చేర్పాటు చేశాం. 10 మండలాల్లో కస్టం హైరింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని మహిళల ఆర్థిక స్వావలంబనకు మహిళాశక్తి క్యాంటీన్లు బ్రాండ్ గా ఎదిగి ఆదర్శంగా నిలిచేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, మహాదేవపూర్, కాటారం,



మోరంచపల్లి పర్లపల్లి లో ఇందిర మహిళా శక్తి క్యాం టీన్లు ఏర్పాటు చేశిమని ఈ సం దర్భంగా తెలిపారు అనంతరం ఏర్పాటు చేసిన స్టాలిన్ పరిశీ లించారు స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో



చిన్నారుల కార్యక్రమాలు అందరినీ అలరించారు.మన జిల్లాకు యాస్పిరేషన్ లో రాష్ట్రస్థాయిలో అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ చేతులు మీదుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అవార్డు తీసుకో వడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అటవీ అధికారి నవీన్ రెడ్డి,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో రవి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కాటారం, ఆగస్టు 15, మేజర్ సూర్య న్యూస్: 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ సీడ్స్ కాటారం డివిజన్ అధ్యక్షుడు తోట సమ్మయ్య జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు, జవాన్ బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు, దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది సమరయోధులు అమరులయ్యారని వారి తాగే ఫలితమే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బొమ్మ సమ్మిరెడ్డి, కాటారం మండల అధ్యక్షులు కవ్వాల చంద్రశేఖర్, యజమానులు, డీలర్లు, పలు కంపెనీలో ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## బెస్ట్ఎంప్లాయ్ అవార్డ్ అందుకున్న సివి సత్యనారాయణ

వెంకటాపురంనూగూరు ఆగస్ట్ 15 మేజర్ న్యూస్ సూర్య: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంద ర్భంగా డిపిఎమ్ఓ పి హెచ్ సి ఎదిర గా విధు లు నిర్వహిస్తున సివి సత్య నారాయణ బెస్ట్ ఎంప్లా య్ అవార్డును ఐటీడీఏ ఏటూర్ నాగారం చిత్ర మిశ్రా చేతు లమీదుగా ప్రశంస పత్రాన్ని అందు కోవడం జరిగినది.



# భయభ్రాంతులకు గురి చేయడం మానుకోవాలి



వరంగల్ (ఆగస్టు 15) సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని దౌలత్ నగర్ గ్రామానికి చెందిన గ్రామ కంఠం భూమిని ప్రభుత్వ భూమి కాదని కోర్టు ఇచ్చిన తీర్పును ఆధారంగా చేసుకొని మేము అందరం కొనుగోలు చేసినాము. ఒక్కొక్కరము కొనుగోలు చేసిన మా 200 గజాల భూమిలోనే ఇండ్లను నిర్మించుకున్నాము. అట్టి భూమిపై గత కొద్ది రోజుల నుండి మా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అధికార పార్టీ నాయకుల అండదం డలతో జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే వద్దకు వెళ్లి లేనిపోని అపోహలను సృష్టిస్తూ అట్టి భూమిపై దుష్ప్రచారం చేయడం వల్ల ప్లాట్లను కొనుగోలు చేసిన మేము భయభ్రాంతులకు గురై సతమతమవుతు న్నాము. మేము కొనుగోలు చేసిన ప్లాట్లకు అన్ని రకాల ఆధారాలు మా వద్ద ఉన్నాయి. ఇట్టి భూమి పైన దుష్ప్రచారం చేస్తున్న వ్యక్తులపైన ఎమ్మెల్యే చొరవ తీసుకొని మాకు న్యాయం చేకూర్చాలని పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేశారు. దౌలత్ నగర్ గ్రామానికి చెందిన కొంతమంది అమాయకులను మభ్యపెట్టి స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో మాలోతు పటియా నాయక్ పసునూరి వినీత్ ముంజాల ప్రశాంత్ ధరావత్ సరిత మాలోతు శీను తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు15,మేజర్ న్యూస్(సూర్య): 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలోచైర్మెన్ అధ్యక్షులు దూదిపాల నరేందర్ రెడ్డి శుక్రవారం జాతీయ జెండాను ఆవిస్కరించి వందన సమర్పణ చేశారు.అనంతరంరాష్ట్ర ప్రభుత్వం డీసీసీబీ, పీఏసీఎస్ పాలకవర్గ పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించిన సంద ర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా చైర్మెన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పెరిగిన పదవీకాలం లో ఎప్పటిలాగే రైతులకు అందుబాటులో ఎరువుల విక్రయాలు, పంట రుణాల ద్వారా రైతులకు సేవ చేస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఎఫ్ పీఓ స్కీముల ద్వారా రైతులకు మరింత సేవ చేసే అవకాశం దక్కినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో డీసీసీ బ్యాంకు మేనేజర్ మహబూబా బి ,అసిస్టెంట్ మేనేజర్ స్వప్న,సంఘం వైస్ చైర్మెన్ చిర్ర నాగరాజు,డైరెక్టర్లు చింత ఎల్లయ్య ,తోట సత్యనారాయణ ,చల్ల సత్తిరెడ్డి, చట్ల యాకయ్య, తోట అంజ య్య ,వక్కల లక్ష్మి, గుగులోతు ఉమ్లా నాయక్, కేశిరెడ్డి రఘొత్తం రెడ్డి ,వె న్నం రమ ,మారేపల్లి కిషన్ రెడ్డి, సంఘ సీఈవో ఎండి మగ్దుమ్ అలి ,సిబ్బం ది మతిన్ అలి, రాజు ,రాంప్రసాద్, కార్తీక్,సృజన, రైతులు పాల్గొన్నారు.



# బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్ అందుకున్న సుజన్ తేజ

వరంగల్ ఆగస్ట్ 15 మేజర్ న్యూస్ (సూర్య) 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వరంగల్ ఏఎంఓ గా విధులు నిర్వహిస్తున ఉండ్రాతి సుజన్ తేజ బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద చేతు లమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న పలువురు ఉద్యోగులు



మంగపేట, ఆగస్టు 15, సూర్య (మేజర్ న్యూస్):స్వాతంత్ర దినోత్సవం పురష్కరించుకుని అందచేసే ఉత్తమ ఉద్యోగి అవార్డుని మంగపేట మండలంలోని వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న పలువురు ఉద్యోగులు అందుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి చేతుల మీదుగా మంగపేట ఏఓ చేరాలు, ఎంపిడిఓ భద్రు, ఎంపిఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అజ్మత్, పోలీస్ కానిస్టేబుల్ రమేష్ తో పాటు తదితర ఉద్యోగులు ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు వారికి షోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

# గీసుగొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



గీసుగొండ ఆగస్ట్ 15 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు,విద్యా సంస్థల్లో అయా కార్యాలయాల అధికారులు,సంస్థల అధినేతలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమర యోధుల దేశభక్తిని పెంపొందిం చుకోవాలని సూచించారు.దేశాభివృద్ధికి పాటు పడాలన్నారు.విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్ పతాకావిష్కరణ చేశారు.కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో పాక శ్రీనివాస్,సూపర్డెంట్ కమలాకర్,షాజహాన్,ఏపిఓ చంద్ర కాంత్ పాల్గొన్నారు.గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శౌర్య శరణ్య జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.సొసైటీ కార్యాలయంలో రడం శ్రీధర్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.గౌడ సంఘం ఆధ్వర్యంలో పొగాకు బిక్షపతి జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో వీరగోని రాజ్ కుమార్,దౌడు బాబు,కోల ప్రవీణ్,కోల ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం



మొదటి పేజీ తరువాయి..

పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రాష్ట్ర , అటవీ , దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగుర వేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం పరేడ్ వాహనంలో మంత్రి కొండా సురేఖ , జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లకు వివిధ విభాగాల పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు జాతీయ భావాన్ని పెంపొం దించే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పదో తరగతి , ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో జిల్లా టాపర్లుగా నిలిచిన పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాశాలల విద్యార్థులకు పది వేల చొప్పున ఎనిమిది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రశంసా పత్రాలను అందచేశారు. పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ స్నేహ శబరీష్, సిపి సన్ ప్రీత్ సింగ్ సందర్శించి వాటి వివరాలను అ డిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగరాసి అన్నదాతల సంక్షేమానికి 1లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 25. 35 లక్షల మంది రైతులకు 20 వేల616 కోట్ల రుణ మాఫీ చేసి దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాశామన్నారు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించినట్లు తెలిపారు. ప్రభుత్వం రుణ మాఫీ పథకం అమలు చేయడం ద్వారా హనుమకొండ జిల్లాలోని 54, 734 మంది రైతులకు 450. 09 కోట్ల



రూపాయలను రుణ మాఫీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపి డాక్టర్ కడియం కావ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి రమేష్ రాథోడ్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.









## యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ కు సంపంగి గ్రూప్ ఆర్థిక సాయం

మహబూబాబాద్, ఆగస్టు 15, మేజర్ న్యూస్: మహబూబాబాద్ జిల్లా ఉల్లిపల్లె భుక్యా తండాకు చెందిన ప్రతిభావంతుడైన యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ నాయక్కు హిమాలయ శిఖరారోహణ కోసం కావలసిన పరికరాలు, శిక్షణ, ప్రయాణ ఖర్చుల నిమిత్తం సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ రమేష్ సంపంగి ఆధ్వర్యంలో రూ.1 లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ప్రతిభ, పట్టుదల కలిగిన యువతను ప్రోత్సహించడం సంపంగి గ్రూప్ లక్ష్యం అని సంస్థ ఎమ్.డి , సీఈఓ సురేష్ సంపంగి తెలిపారు. సహాయం పట్ల యశ్వంత్ కృతజ్ఞతలు తెలుపుతూ దేశానికి గౌరవం తెచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.

# సమగ్రాభివృద్ధే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

స్టేడియంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. వేడుకలకు ఆలేరు శాసన సభ్యులు , ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరు కాగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డిసిపి రాజమహేంద్ర నాయక్ , ఏసిపి పండరి చేతన్, ఆర్డిఓ గోపిరామ్ లు స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ శాఖల ద్వారా జరుగుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును, సాధించిన ప్రగతిని తన సందేశం ద్వారా ప్రజలకు తెలిపారు. అనంతరం 377 ఎస్ హెచ్ సి





లకు 40.30 కోట్ల బ్యాంక్ లింకేజి రుణాలు , స్త్రీ నిధి రుణాలు 43 సంఘాలకు 5.73 కోట్ల రుణాలను, ఉత్తమ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డిసిపి రాజమహేంద్ర నాయక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ , ఆర్డిఓ గోపిరాం, వివిధ శాఖ లకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచితంగా పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ



**ఆత్మకూరు ఆగస్టు 15, మేజర్ న్యూస్ (సూర్య):** ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న ఆదిత్య ఫర్టిలైజర్ యజమాని కందికొండ అశోక్ 5000 వేల రూపాయల విలువగల పరీక్ష ప్యాడులు పెన్నులు పెన్సిల్స్ ఉచితంగా పంపిణీ చేశారు .విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు పరీక్షల్లో ఉతితీర్ణత సాధించి కష్టపడి చదివి పై స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు .సమాజానికి సేవ చేయాలని ,విద్యార్థులు ఎంతో ఎత్తు ఎదగాలని ,భారత దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని ,దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉందని ,దేశానికి ఎంతో సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉచితంగా పరీక్ష పాడ్ లు పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేసిన ఆదిత్య ఫర్టిలైజర్ యజమాని కందికొండ అశోక్ ను ఉపాధ్యాయులు అభినందిస్తూ ఇలాంటి సేవలు మరెన్నో చేయాలని విద్యార్థులకు అండగా నిలవాలని అశోకు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# మొక్కలు పంపిణీ...



**నెల్లికుదురు ఆగస్టు 15 మేజర్ న్యూస్ (సూర్య)**

మైరాడ సీడర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వారి కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అకౌంటెంట్ ప్రవీణ్ కుమార్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీధర్ అగ్రనామిస్ట్ చిట్టి బాబుతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పిసిపి ప్రాజెక్టు సౌజన్యంతో 80 మంది రైతులకు ఐదు రకాల మొక్కలను అందజేశారు. తమ సంస్థ పత్తి రైతులపై పనిచేస్తుందని అందులో భాగంగానే పిసిపి రైతులకు మొక్కలను అందజేశామని తెలిపారు భవిష్యత్తులో అనేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది గడ్డమీది వెంకన్న మురళి దర్గయ్య దామోదర్ యాకన్న అశ్విని నవ్యరాణి ఉమారాణి సుజాత సాగర్ తో పాటుగా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**నర్సింహులపేట ఆగస్టు 15 సూర్య మేజర్ న్యూస్**






మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీల్లో, ప్రైవేట్ సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ముందుగా పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సురేష్ జెండా ఎగరవేయగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రమేష్ బాబు త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు. పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము జెండా ఎగరవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధిక జండా ఎగరవేయగా మండల పశు వైద్యశాలలో సౌమ్య జెండా ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితం గానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తులు చేసిన సేవలు త్యాగాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు మరియు తహసిల్దార్ కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్ సుధాకర్ నాయక్, ఆర్ ఐ అఖిల్ సిబ్బంది. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా,



**ఆత్మకూరు, ఆగస్టు 15, మేజర్ న్యూస్(సూర్య)**

79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శుక్రవారం స్థానిక తహసిల్దారు కార్యాలయం నందు మండల తహసిల్దార్ ఎన్. జగన్ మోహన్ రెడ్డి జెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం నందు మండల ప్రత్యేక అధికారి బి నిర్మల పతాకావిష్కరణ చేసి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శ్రీనివాసరెడ్డి ఏపీవో పుర ప్రముఖులు వివిధ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి పోస్తున్న పాఖాల

**నర్సంపేట ఆగస్టు 15 మెజర్ (న్యూస్ )సూర్య**

మన నియోజకవర్గం లోని కాకతీయుల చేత నిర్మించబడిన చారిత్రక పాఖాల సరస్సు నేడు మత్తడి పోయడంతో నియోజకవర్గ,మరియు పాఖాల ఆయకట్టు రైతులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి రామప్ప పాకాల ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను పాకాల సరస్సులోకి తీసుకువచ్చి 33 వేల ఎకరాల ఆయకట్టును రెండు పంటలకు స్థిరీకరించి రైతులకు శాశ్వత సాగు నీటినీ అందివ్వడం జరిగింది ,వర్షభవా పరిస్థితులు ఎలా ఉన్నా ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు రెండు పంటలకు నీరందించే అవకాశం ఉందని తెలిపారు. మొదటిసారిగా నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే కేసీఆర్ ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలకు చరిత్రలో నిలిచిపోయే విధంగా శాశ్వత సాగునీటి ప్రాజెక్టును ఏర్పాటు చేయడం, నేడు అది పాకాల రైతులకు రెండు పంటలను గ్యారెంటీగా అందివ్వడం నాకు ఎంత సంతృప్తిఇచ్చింది అన్నారు, గతంలో నాకన్నా ముందు గెలిచిన ఎంతోమంది ప్రజాప్రతినిధులు గోదావరి జలాలను తీసుకువస్తాం పాఖాలకు అని హామీ ఇచ్చినారు,కానీ అది హామీగానే మిగిలిపోయింది తప్ప కార్యరూపం దాల్చలేదు అసాధ్యం అనుకున్న ప్రాజెక్టును నేడు సుసాధ్యం చేసి రాజకీయంగా, వ్యక్తిగత పదవులను, అవకాశాలను వదులుకొని ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగిందని తెలిపారు, పాకాల ఆయకట్టు రైతులు సుఖ సంతోషాలతో సిరి సంపదలతో సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా కోరుకున్నారు.



# ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం...

## సింగపురం ఇమ్మానీయేల్ రాజ్

**స్టేషన్ ఘనపూర్, ఆగస్టు15,మేజర్ న్యూస్(సూర్య):**



సింగపురం కుటుంబాన్ని నమ్ముకొని తమ వెంటే ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా కుమారుడు యువ నాయకుడు సింగపురం ఇమ్మానీయేల్ రాజ్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏదునూరి వెంకటేష్ భార్య లక్ష్మి ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం ఇమ్మానీయేల్ రాజ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వెంకటేష్ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసాను ఇచ్చారు. నమ్ముకున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి కంటికి రెప్పలా కపడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక ,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య ,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రడపాక రాజ్ కుమార్ , మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి నారగొని పద్మ ,మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్ ,చిల్పూర్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ మణి , సీనియర్ నాయకులు సాల్మాన్ ,తాటికొండ సంపత్ ,సుమలత ,యూత్ నాయకుడు ప్రతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**నెల్లికుదురు ఆగస్టు15 మేజర్ న్యూస్ (సూర్య)**

ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు పోరాడి సాధించిన స్వాతంత్ర్య భారతంలో మువ్వన్నెల జెండారెపరెపలు అడుగడుగునాకన్నుల పండుగ చేస్తున్నాయని ఎస్సై సిహెచ్ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 79వసంవత్సరస్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ బాబు,తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చందా నరేష్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సింగరపు కుమార్, మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారి రాందాస్,స్థానిక గ్రామపంచాయతీలో ఎంపీ ఓ పద్మ,సహకార సంఘంకార్యాలయం వద్ద కాసంలక్ష్మీ చంద్రశేఖర రెడ్డి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శారద,ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ ఉపేందర్ రావు,కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్ సుమలత,విద్యుత్ కార్యాలయంలో ఏఈ సింధు,132/33కె.వి ట్రాన్స్కో వద్ద షిఫ్ట్ ఆపరేటర్ నరేష్,ప్రభుత్వ జూనియర్ కళాశాలలోప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దయూత్ కాంగ్రెస్ అధ్యక్షులుమద్దిరాజేష్,బారాసకార్యాలయం వద్ద మండల అధ్యక్షులుపరిపాటి వెంకట్ రెడ్డి,ప్రగతి స్కూల్లోప్రధానోపాధ్యాయులు గొట్టిముక్కల ఆది రెడ్డి,సెక్రెడ్ హర్ట్ స్కూల్లో ఫాదర్ తంగప్పన్ జాతీయపతాకాన్ని ఎగరవేశారు. అనంతరంవారు మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులనుస్మరించుకోవడం కాకుండా వారి సద్గుణాలను,పోరాట ప్రతిమలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో మంచిపనులకు ఉపయోగపడేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోవివిధ కార్యాలయాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ స్పీకర్ చేత ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై పిల్లల రాజు

**దంతాలపల్లి ఆగస్టు 15,( సూర్య న్యూస్):**



మండల కేంద్రంలో ఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎస్ఐ పిల్లల రాజు ఉత్తమ సేవలు అందిస్తున్నందుకుగాను ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవ ప్రశంస పత్రాన్ని డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచంద్రనాయక్ చేతుల మీదుగా శుక్రవారం, మహబూబాద్ జిల్లా కేంద్రంలో అందుకున్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నా ఉత్తమ సేవలను గుర్తించి ప్రశంస పత్రాన్ని అందించిన డిప్యూటీ స్పీకర్ మరియు పోలీసు ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు,ఈ ప్రశంస పత్రంతో నేను ఇంకా భవిష్యత్తులో అనేక ఉత్తమ సేవలు అందించడానికి ఉత్సాహాన్ని అందించిందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## ఎందరోమహనీయులత్యాగఫలమే ఈస్వేచ్ఛ స్వాతంత్ర్యం

**నెల్లికుదురు ఆగస్టు 15 మేజర్ న్యూస్ (సూర్య)**



ఎందరోమహనీయులత్యాగఫలమే ఈ స్వేచ్ఛ స్వాతంత్ర్యమని ఎంపియుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవి సంజీవరావుఅన్నారు. శుక్రవారంమండలంలోని నైనాలఎంపీ యుపిఎస్ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయపతాకాన్ని ఎగురవేసి ఘనంగా నిర్వహించిన అనంతరం ఆర్ఎంపీ డాక్టర్ పీర్ మహమ్మద్ విద్యార్థులకు పరీక్షప్యాడులు పంపిణీ చేశారు. రిపబ్లిక్ డే రోజున విద్యార్థులకువిద్యార్థులకు షూ లు బహూకరిస్తానని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు సంజీవరావు మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితాన్ని అనుభవిస్తూన్నామని, అలాంటి గొప్ప మహనీయులను స్మరించుకోవడంమన కర్తవ్యంఅనిఅన్నారు. విద్యార్థులకుప్యాడులు పంపిణీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల కోసం ఇంత సహకారం అందిస్తున్నందుకు విద్యార్థుల మనసులో నిలిచిపోతారని అన్నారు. గ్రామస్తులైన ఓర్సు నరసయ్యపాఠశాలలో వేదిక నిర్మించి దానికి రేకుల షెడ్డు నిర్మిస్తానని హమి ఇచ్చారు. గ్రామస్తులందరూపాఠశాల అభివృద్ధి కోసం పిల్లలు ఎదుగుదల కోసం స్వచ్ఛందంగా ముందుకు రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయపర్తి, ఆగస్టు 15(మేజర్ న్యూస్ సూర్య):**

మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ???? వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కిషన్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజేందర్,అమరవీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ రామచంద్రారెడ్డి, రైతు వేదిక ఆవరణలో మండల వ్యవసాయ అధికారి వీరభద్రం, వెటర్నరీ హాస్పిటల్ వద్ద వెటర్నరీ డాక్టర్ శృతి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి,ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సతీష్, అన్ని గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిఠాయిలు తినిపించి స్వాతంత్ర శుభాకాంక్షలు తెలియజేశారు

## మహనీయుల త్యాగాలు చిరస్మరణీయం

**రాయపర్తి,ఆగస్టు 15(మేజర్ న్యూస్ సూర్య):**



స్వాతంత్ర్య పోరాటంలో మహనీయుల త్యాగాలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ???? వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అని అన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్లను తెంచుకొని భారతమాత స్వేచ్ఛ వాయువులను పీల్చుకుంటూ స్వతంత్ర దేశంగా వెలసిన చారిత్రాత్మక రోజు అని అన్నారు. స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని,వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హయ్యా నాయక్, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, పెండ్లి మహేందర్ రెడ్డి,వనజ రాణి, ఉల్లెంగు ల యాదగిరి,చిర్ర మల్లయ్య,మచ్చ నిలయ్య,ఎండీ నయీమ్,కందికట్ల రాజయ్య,ఐరెడ్డి ఎల్లా రెడ్డి, గారే బిక్షపతి,గుగులోత్ యాకుబ్, గారే ఉప్పల స్వామి,ఎండీ గౌస్ ఖాన్, ఎస్ కె రఫీక్,పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్ లకు పూర్వ విద్యార్థి ప్రోత్సహం

**గార్ల అగష్టు 15 మేజర్ న్యూస్ ( సూర్య )**



మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయంలో పాఠశాల కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2005 - 06 విద్యా సంవత్సరంలో ఇదే పాఠశాలలో 10వ తరగతి వరకు అభ్యసించిన మండల పరిధిలోని పోచారం గ్రామానికి చెందిన శాగంటి శ్రీనివాస్ కుమారుడు రాకేష్ వైద్య విద్యను అభ్యసించి ప్రస్తుతం ఖమ్మం పట్టణంలోని సాయిరాం ఆసుపత్రిలో గ్యాస్ట్రో ఎంట్రాలజీ డిపార్ట్మెంట్లో గ్యాస్ట్రో ఎన్ కో సర్జన్ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. చదువుకున్న పాఠశాల పై అభిమానంతో 2024 - 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థాయిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డాక్టర్ రాకేష్ తండ్రి శ్రీనివాస్ పాఠశాల కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు నగదు బహుమతి తో పాటు మెమొంటాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ సంజీవరెడ్డి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు




**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 15 ):-**
జనగామ జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు సంఘ అధ్యక్షులు దీగోజు సాంబాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు తెలంగాణ సాధించుకుంటే మన బతుకులు మారుతాయనే ఆలోచనతో ఆత్మ బలిదానం చేసుకున్న తన ఆత్మకు శాంతి చేకూరాలంటే విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం అన్ని రంగాలలో ఆదుకోవాలని అప్పుడే తన ఆత్మకు శాంతి కలుగుతుందని ప్రభుత్వము ఉచిత పథకాలను తగ్గించి అర్హత కలిగిన ప్రతి పేదవాడికి విద్యా వైద్యం ఉచితంగా అందిస్తే సరిపోతుందని అనవసరమైన ఉచిత పథకాలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిద్ధిరాములు కోశాధికారి సాతెల్లి రాజు యూత్ అధ్యక్షులు సరబోజు రాజు మరియు చెల్లోజు నవీన్ సుత్తోజు వీరాచారి కాసోజు సంతోష్ మద్దోజు గంగాభవాని సంబోజు బ్రహ్మాచారి బండ్ల మల్లేశం సిద్దోజు రమేష్ మొదలగు కార్యకర్తలు పాల్గొని శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలను అంగరంగ మహా వైభవంగా నిర్వహించినారు

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 15):-**




పంజరంలోని పక్షికే ఎగరడంలోని ఆనందంఅర్థంఅవుతుంది, బోనులోని జింకకే పరుగు విలువ తెలుస్తుంది.. ఒడ్డునపడిన చేపకే పరాధీనతలోని హింస అవగాహనకు వస్తుంది..మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ .. అయాచితం కాదు, యాదృచ్ఛికంగానూ రాలేదు.. పోరాటాల ఫలితమిది.. త్యాగాలవరమిది...మన దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమర వీరులను స్మరించుకుంటూ,ఐకమత్యం, సోదరభావం, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుదాం.భవిష్యత్తు తరాల కోసం మన దేశాన్ని మరింత బలంగా, సుసంపన్నంగాతీర్చిదిద్దుదాం. సార్వభౌమాధికార ,సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర లక్ష్యాల అందటమే నిజమైన స్వతంత్రం,

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 15):-**
79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జీవన్ గ్రీన్ హెూప్ సొసైటి చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ఆద్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి తదనంతరం దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ మాట్లాడుతూఎందరో యోధులు, మేధావులు చేసిన పోరాట ఫలం స్వాతంత్ర్యం. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ విశిష్టత. ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్న ఈ ప్రత్యేకతను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. అన్ని వర్గాలను కలుపుకొని వెళ్తూ..సోదరభావంతో మెలుగుదాం. దేశ ఐక్యతను ఇనుమడింపజేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మల్లి రాజు , మచ్చ బాలనర్సయ్య, మల్లేష్, గన్ను కార్తీక్, తిరుమల్,రాజ్ కుమార్ రోడ్రిక్స్, కార్తీక్, వినయ్, మోక్ష.ఉల్లోజు భాగ్యలక్ష్మి, సుజాత, మేఘన, అండాలు , మానస , తదితరులు పాల్గోన్నారు



## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం

**మరిపెడ,ఆగస్టు 15,మేజర్ న్యూస్(సూర్య):**



దేశ విముక్తి కోసం అసువులు బాసిన అమరులను ప్రతి ఒక్కరూ కీర్తించుకోవాలని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు.శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో,మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. మరిపెడ మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు.అగ్రికల్చర్ కార్యాలయంలో ఏడిఏ విజయచంద్ర,ఏవో వీరా సింగ్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,పోలీస్ స్టేషన్లో సిఐ రాజ్ కుమార్ గౌడ్,ఎస్సై బోలగాని సతీష్, అదరపు ఎస్సై కోటేశ్వరరావు,తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కృష్ణవేణి,ఆర్ ఐ శరత్ చంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి నాయక్ జాతీయ జెండా ఎగురవేశారు.ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ విజయానంద్, సొసైటీ సీఈవో నరేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు, మాజీ సర్పంచ్ రాంలాల్, మాజీ వైస్ చైర్మన్ మున్సిపాలిటీ బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ కిషన్ నాయక్, నాయకులు షేక్ అఫ్జల్, జాటోత్ సురేష్,నరేష్,దస్రు, జరుపల విజయ్,శ్రీను, రవికాంత్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

**కేసముద్రం,ఆగస్టు 15:**



కేసముద్రం స్టేషన్ లోని అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం 79వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడి టీచర్ రాజమణి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.కాగా చిన్నారి, బంగారు తల్లి వర్ణిక యాదవ్ భరతమాత వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో నాగనబోయిన సునితా వెంకటేశ్వర్లు,ములుక చంద్రకళ, వూరుగొండ శాంత, బోజనపల్లి వెంకటలక్ష్మి,ఎండి జహీర, గుడిమల్ల పద్మ, ఎన్.సింధు యాదవ్, ప్రశాంతి,ఆయా అరుణ తో పాటు పలువురు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



## ఉత్తమ పోలీస్ కానిస్టేబుల్ అవార్డు అందుకున్న రమేష్



**భీమదేవరపల్లి, ఆగస్టు 15(మేజర్ న్యూస్ సూర్య):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న దొంగల రమేష్ ఉత్తమ పోలీస్ కానిస్టేబుల్ అవార్డుకు ఎంపికయ్యారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ స్నేహ శబరిష్, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ పోలీస్ కానిస్టేబుల్ అవార్డు అందుకున్న రమేష్ కు ఎస్ఐ దివ్య, పోలీస్ సిబ్బంది, మండల అధికారులు అభినందనలు తెలిపారు.

## జాతీయ పతాకం ఆవిష్కరణ



**భీమదేవరపల్లి, ఆగస్టు 15(మేజర్ న్యూస్ సూర్య):**
79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 79 అడుగుల ఎత్తులో జాతీయ పతాకం రెపరెపలాడింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర పీవీ రంగారావు బాలికల విద్యాలయం ఆవరణలో శుక్రవారం ఖాజీపేట్ ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి సహకారంతో దీన్ని ఏర్పాటు చేశారు. 9 అడుగుల పొడవు, 12 అడుగుల వెడల్పుతో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ప్రిన్సిపల్ అఫ్రిన్ సుల్తానా ఆవిష్కరించారు. ముందుగా స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం భారీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ దేశభక్తిని, ప్రజల్లో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా 79 అడుగుల ఎత్తు కలిగిన జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగిందన్నారు. రెపరెపలాడుతున్న జాతీయ పతాకం జాతీయ సమైక్యతకు, దేశభక్తికి నిదర్శనమన్నారు. ఇందులో సీఐ పులి రమేష్, ఎస్ఐ లు దివ్య, సాయిబాబు, ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జెండా పండుగ

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 15):-**
జనగామ జిల్లా కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో కార్పెంటర్స్ జిల్లా అధ్యక్షులు దీగోజు సాంబ చారి 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసినారు ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు కోశాధికారి సాతెల్లి రాజు యూత్ అధ్యక్షులు సరబోజు రాజు ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ సహాయ కార్యదర్శి సుత్తోజు వీరాచారి మహిళా సంఘం అధ్యక్షురాలు గంగాభవాని అలాగే సంఘ సభ్యులు కాసోజు సంతోషి మడిపోజు రాములు సిద్ధూజు రమేష్ బండ్ల మల్లేశం సంబోజు బ్రహ్మచారి పడకంటి చంద్రమౌళి కాసాల నరసింహ చారి మరియు మొదలగు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు



# ప్రభుత్వం ప్రైవేట్ ఉపాధ్యాయుల కృషిని గుర్తించాలి

## టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బయ్యా శివరాజ్



**హన్మకొండ: ఆగస్ట్ 15 , మేజర్ న్యూస్ సూర్య**
తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సత్కరించాలనీ టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బయ్యా శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రైవేట్ ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. దాదాపు 15 సంవత్సరాలుగా ప్రైవేట్ ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కోసం, హక్కుల సాధన కోసం , సమస్యల పరిష్కారం కోసం , సంక్షేమం కోసం మరియు వారి ఐక్యత కోసం టీపీటీఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన చరిత్ర మనందరికీ తెలిసిన విషయమే. భవిష్యత్తులో కూడా ఈ పోరాటం కొనసాగుతదనీ, అందుకు మీ అందరి భాగస్వామ్యం కూడా చాలా అవసరమనీ , మీరు చైతన్యమై ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రంలో దాదాపు 12 వేల ప్రైవేట్ పాఠశాలలో 30 లక్షల మంది విద్యార్థులకు 3 లక్షల మంది ప్రైవేటు ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారు. వారి అర్హతకు తగిన జీతం లేదు, సమయానికి జీతాలు రావు. ప్రభుత్వ సెలవులు ఉండవు, ప్రభుత్వ సమయ వేళలు ఉండవు. 12 నెలల జీతం ఉండదు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు ఉండవు. ఇన్ని సమస్యలతో సతమతం అవుతూ, మరోపక్క విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలబెడుతున్నారు ప్రైవేట్ ఉపాధ్యాయులు. పదవ తరగతి ఫలితాల్లో ప్రైవేట్ ఉపాధ్యాయుల శిక్షణలో విద్యనభ్యసించిన విద్యార్థులు ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించడం మన కృషికి నిదర్శనం. మరి ఇంత కష్టపడుతున్న ఉపాధ్యాయులను ఎవరు గుర్తిస్తున్నరు? ఎవరు గౌరవిస్తున్నరు? ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సెప్టెంబర్ 5 న జరిగే జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం రోజున వారిని ఎందుకు గుర్తించి సత్కరించడం లేదు? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యతా యుతంగా ప్రవర్తించి తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చాలనీ, అదేవిధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలతో సత్కరించాలనీ కోరారు. ఈ సమావేశంలో గీసుగొండ మండల అధ్యక్షుడు దామెర సూర్యచంద్ర, సంగెం మండల అధ్యక్షుడు ఎల్కుర్తి రవి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రాథోడ్, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాకూబ్ పాషా, గీసుగొండ మండల ఉపాధ్యక్షులు అశోక్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**పాలకుర్తి ఆగస్ట్ 15 మేజర్ న్యూస్ (సూర్య)**
79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాలకుర్తి మండల కేంద్రంల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జాతీయ పతకావిష్కరణ కార్యక్రమం జరిగింది. పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, సమాజంలో సమానత్వం మరియు అభివృద్ధి సాధించడం మనందరి బాధ్యత. యువత దేశ భవిష్యత్తు, వారు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్ ఐ రాకేష్ కు జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగి అవార్డు



**పాలకుర్తి ఆగస్ట్ 15, మేజర్ న్యూస్ (సూర్య):**
ప్రజలకు ఉత్తమ సేవలను అందించినందుకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పాలకుర్తి మండలం నుండి మండల రెవెన్యూ అధికారి రాకేష్ కు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ చేతులమీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు సేవ పురస్కారాలు..



**పాలకుర్తి ఆగస్ట్ 15 మేజర్ న్యూస్ (సూర్య)**
79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా స్థాయిలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా విద్యాధికారి ప్రపుల్ సింగ్ చేతుల మీదుగా జిల్లా స్థాయిలో జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. పాలకుర్తి మండలానికి చెందిన మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య కు గుణాత్మక విద్య కార్యక్రమంలో భాగంగా విశేష సేవలు అందించినందుకు పురస్కారం లభించింది. మండలంలోని ఉపాధ్యాయులు అన్నవజ్జుల నరసింహమూర్తి, పాలకుర్తి (జెడ్పిహెచ్ఎస్) సముద్రాల శేషగిరిరావు, ప్రాథమిక పాఠశాల (పెద్దతండ) మాస్టర్ ట్రైనింగ్ విభాగంలో ఉత్తమ ట్రైనర్స్ పురస్కారాలు లభించినవి. పాలకుర్తి స్కూల్ కాంప్లెక్స్ కు చెందిన గుగులోత్ కిషన్ సిఆర్పి విభాగంలో ఉత్తమ పురస్కారంను పొందారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ

**ఇనుగుర్తి, ఆగస్టు 15, మేజర్ న్యూస్ (సూర్య):**
స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఇనుగుర్తి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామం యువసేన యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద యూత్ ఉపాధ్యక్షుడు మలిశెట్టి మహేష్ త్రివర్ణ పథకాన్ని ఘనంగా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న భారతదేశం వందల ఏళ్ళ బానిసత్వాన్నుంచి విడుదల యిందని దానికి గుర్తుగా, స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభు త్వం ఆగస్టు 15 న భారత స్వాతంత్ర్య దినోత్సవంగా ప్రకటించి ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటూ వస్తుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లు సంపత్, మైదం యాకన్న, చీకటి స్టాలిన్, మైదం శ్రీను, కొక్కు నరసింహ, తోట దేవేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతులమీదుగా దళిత రత్న అవార్డు తీసుకున్న మోటం శ్రీనివాస్....

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 15,మేజర్ న్యూస్(సూర్య):



జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి చెందిన మోటం శ్రీనివాస్ దళిత సామాజిక వర్గానికి చెందిన బెడ బుడుగాజంగాల కులంలో పుట్టి తమ కుల వృత్తులలోపాటు, చదువులో, వ్యాపారాలలో ముందుండాలని పలు సేవా, చైతన్య కార్యక్రమాలు నిర్వహించి నందుకు హైద్రాబాద్ లో బాబు జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాల కమిటీ ఇచ్చినటు వంటి దళిత రత్న అవార్డు మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదుగా శుక్రవారం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చేతులమీదుగా ఈ అవార్డు తీసుకోవడం తనకు సతోషముగా ఉందన్నారు. తనకు ఈ అవార్డు రావడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి కిషన్ రాజు, జీడి రమేష్ కుమార్, పసుల యాదగిరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చేపూరి చిరంజీవి, జిల్లా నాయకులు కొలిపాక సతీష్, తెల్లకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఇంచార్జ్ జడ్జి

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు15,మేజర్ న్యూస్(సూర్య):



స్టేషన్ ఘనపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక పోలీసులు కవాత్ నిర్వహించారు.అనంతరం ఘనపూర్ ఇన్చార్జి జడ్జి శశి జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్యమన్నారు. ఈ స్వతంత్ర భారతదేశంలో ఏ ఒక్క పేదవానికి అన్యాయం జరగకుండా చూడాలని అందులో న్యాయవాదుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అదేవిధంగా న్యాయవ్యవస్థ తప్పుదారిలో నడవకుండా సరి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు, అంతేకాకుండా ఈ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.మత్తు పదార్ధాలకు బానిసలై తమ విలువైన జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మునిగాల రవీంద్ర, , లైబ్రరీ సెక్రటరీ అమోజు శ్రీనివాస్, కోశాధికారి సొలోమోను రాజ్, జాయింట్ సెక్రటరీ గుర్రం బాబురావు, స్పోర్ట్స్ సెక్రటరీ మారపాక ప్రలక్ష్మన్, న్యాయవాదులు ఉమారాణి, పనికర శ్రీశైలం, తాటికాయల అశోక్,గుర్రం అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**తొర్రూర్ ఆగస్టు 15 మేజర్ న్యూస్ (సూర్య)**

స్థానిక పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై జాతీయ పథకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దేశం యొక్క స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనను అంత మోదించడం కోసం అనేకమంది ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రాన్ని సంపాదించడం జరిగిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం అనేకమంది త్యాగాలు చేయడం జరిగిందని అమరుల యొక్క ఆకాంక్షలు నెరవేర్చడం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. మన దేశం స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు గడిచిందని బ్రిటిష్ కబంధహస్తాల నుంచి స్వేచ్ఛ వాయువుని పిలిచి రోజుగా ఆగస్టు 15 ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామన్నారు. బ్రిటిష్ పాలను అంత మోదించి తర్వాత దేశం సర్వ బౌమాఆధికారాన్ని సంపాదించిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ ఆధ్వర్యంలో అనేక విరోచిత పోరాటాలు చేసి ఆగస్టు 15 1947లో అర్ధరాత్రి 12 గంటలకు బ్రిటిష్ వారిని భారతదేశం నుంచి వెళ్లగొట్టడం జరిగిందన్నారు. స్వాతంత్ర పోరాటంలో అమరులైన వారి ఆశయాలను భావితరాలకు తెలియజేస్తూ నవభారత నిర్మాణానికి పునాదులు వేయాలన్నారు. దేశం పట్ల ప్రజల పట్ల ప్రేమ స్నేహ శీలత భావాన్ని కలిగి మనమంతా భారతీయులమని మన ఐక్యమత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ప్రతి పౌరుడు కంకణ బద్ధుడై దేశ సమగ్రతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు మహిళా నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మల్హర్, ఆగస్టు15 మేజర్ న్యూస్ సూర్య :



మండల కేంద్రమైన తాడిచర్ల హనుమాన్ సెంటర్ లో 79 భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పథకాన్ని తాడిచర్ల ముదిరాజ్ గ్రామ శాఖ అధ్యక్షులు బొంతల శంకర్ ఆవిష్కరించి, జాతీయ గేయాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్, పెద్దమ్మ గుడి చెర్మెన్ ముద్రవేణి సురేష్,మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు, సొసైటీ చెర్మెన్ బోనగిరి ఓదెలు, పెద్ద మనుషులు, ఆకుల నర్సింగం, ఆకుల రాజయ్య, గంగుల శ్రీను, బోనగిరి రాజయ్య,సోసైటీ డైరెక్టర్ ఆకుల పర్వతలు,కుల సంఘం సభ్యులు సిగిరి క్రాంతి, భూమయ్య, టి రాజయ్య, తిరుపతి, ఓదెలు, లింగయ్య,రాజేశం, నారాయణ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మల్హర్, ఆగస్టు 15 మేజర్ న్యూస్ సూర్య:



వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జీ దుమ్ము వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ అధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కొయ్యూరు, వల్లెంకుంట గ్రామాల్లో వికలాంగులు, వృద్ధులు, వితంతు మహిళలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు రూ 6 వేలు, వృద్ధులు, వితంతువులకు రూ నాలుగు వేలు, కండరాల క్షీణత బాధితులకు రూ 15 వేలు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే ప్రదాన డిమాండ్ తో ఈ నెల 20 న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మంథని నియోజకవర్గ కేంద్రానికి వస్తున్న సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంథని సమ్మయ్య, శనిగరం నరేష్, రవి, సారక్క తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**దేవరుప్పుల ఆగస్టు 15 మేజర్ న్యూస్ (సూర్య):** ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగానే దేశ స్వాతంత్రం సిద్ధించిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన నల్ల శ్రీరాములు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల స్వాతంత్ర్య కాంక్షలు నెరవేర్చిన అమరులైన త్యాగమూర్తులకు శిరస్సు వంచి నమస్సుమాంజలు అర్పిస్తున్నామన్నారు. దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు, పలువురికి సీట్లు తినిపించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేశ్ మహమ్మద్ గులాం రసూల్ విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న మండల నాయకులు బోనగిరి యాకస్వామి ఓడపల్లి రవీందర్ రెడ్డిరాజుల రమేశ్ తోటకూరి పాండుకృష్ణ దావెర అనిల్ దౌపాటి రవి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పల ఉప్పలయ్య ఓడపల్లి పుల్లయ్య మాజీ సర్పంచులు రెడ్డిరాజుల రమేశ్ కుర్ణాల రవి మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకీర్ జక్కుల గంగరాజు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ పారిపెల్లి శ్రీనివాస్ బుర్ర ప్రభాకర్ దుద్దుల సత్తయ్య దౌపాటి నర్సయ్య సంగి కుమార్ తోటకూరి వెంకన్న ఉమేష్ అశోక్ సాత్విక్ నిఖిల్ రవి రాజు మండల నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహానుభావుల త్యాగ ఫలితమే స్వతంత్ర దినోత్సవం..

**దంతాలపల్లి ఆగస్టు15( సూర్య న్యూస్):**




ఆగస్టు మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరంగు జెండాను ఎగరవేసిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుల ప్రాణ త్యాగాలు చేయడం ద్వారానే స్వతంత్ర సిద్ధించిందని భారత ప్రజలు గర్వించదగ్గ రోజు పంద్రాగస్టు అని అన్నారు నేటి బాలలే రేపటి భావి భారత పౌరులను దేశ భవిష్యత్తు కోసం దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్క భారతీయ పౌరుడు పాటుపడాలని ప్రతి విద్యార్థి భారతదేశ గర్వించే స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

## ఎగిరిన మువ్వన్నెల జెండా

**దంతాలపల్లి,ఆగస్టు 15(సూర్య న్యూస్):**



మండలంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దంతాలపల్లి రైతు వేదిక ఎదుట ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మువ్వన్నెల జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి మురహరి దీక్షిత్ పతాకావిష్కరణ చేసిన, అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా భారతదేశానికి బానిస సంకెళ్ల నుండి విముక్తి లభించిందని వారి త్యాగాలను కొనియాడారు వారి త్యాగ ఫలితమే ఈరోజు స్వేచ్ఛగా స్వతంత్రంగా భారత ప్రజలమైన మనము బ్రతకగలుగుతున్నామని అన్నారు భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు సుభాష్ చంద్రబోస్ లాంటివాళ్ళు ప్రాణత్యాగం చేయగా మహాత్మా గాంధీ శాంతి అహింస మార్గం ద్వారా స్వతంత్ర ఉద్యమాన్ని ముందుకు నడిపారని ఆనాటి ఉద్యమ విష యాలను గుర్తుచేసుకోవడం ఎంతో గర్వకారంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమం లో ఏటీఎం ఏ డైరెక్టర్స్ బొడ్డుపల్లి వెంకన్న, యల్లు సంజీవ రెడ్డి, ఫర్టిలైజర్ షాప్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీవన్, సెక్రటరీ రాజు, మరియు అశోక్ సంతోష్,దామోదర్ రెడ్డి,శ్రీను సురేందర్,రాజన్న మరియు రైతులు పాల్గొన్నారు.

## బాధితుడికి పరామర్శించిన సింగపురం ఇమ్మానియేల్ రాజ్

**జఫర్ గడ్, ఆగస్టు 15 మేజర్ న్యూస్ సూర్య:**

మండలంలోని వడ్డెగూడెంకు చెందిన జూనియర్ లైన్మెన్ తటికాయల భాస్కర్ ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర కుమారుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ భాస్కర్ ని పరామర్శించిన, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.బాధితుడికి తీవ్ర స్థాయిలో కరెంట్ షాక్ తగలడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతుకున్న వారికి ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి పిల్లకి చదువులకి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక గారు,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య గారు,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రేడపాక రాజ్ కుమార్ గారు,గ్రామశాఖ అధ్యక్షులు నీలం రాజయ్య,మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోష్ణ గారు,మండల ప్రధాన కార్యదర్శి నారగొని పద్మ గారు,మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్ గారు,మాజీ జడ్పీటీసీ సదయ్య గౌడ్ గారు,సీనియర్ నాయకులు సాల్మాన్ గారు,తటికయాల యాకయ్య,సుమలత గారు, తాటికొండ సంపత్ గారు,యువ నాయకులు ముక్త అలి,నిలం శేఖర్, ఏజాజ్,అఖిల్, రమేష్, తటికాయాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు సింగపురం ఇమ్మానీయేల్ రాజ్ పరామర్శ

**జఫర్ గడ్, ఆగస్టు 15 మేజర్ న్యూస్ సూర్య**



:మండల కేంద్రానికి చెందిన మృతులు మంగలపల్లి ఐలయ్య, మాడరాజు నాగరాజులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని శు క్రవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి సింగపురం ఇందిరా తనయుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు కంటికి రెప్పలు కాపాడుకుంటామని అన్నారు. వారి వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక గారు,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య గారు,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రడపాక రాజ్ కుమార్ గారు, మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోష్ణ గారు,మండల ప్రధాన కార్యదర్శి నారగొని పద్మ గారు,మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్ గారు,గ్రామ శాఖ అధ్యక్షులు నీలం రాజయ్య గారు,మాజీ జడ్పీటీసీ సదయ్య గౌడ్ గారు,మండల అధికార ప్రతినిధి ముక్తార్ ఆలీ,చీల్పూర్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ మణి గారు, సీనియర్ నాయకులు సాల్మాన్ గారు,తాటికొండ సంపత్ గారు,సుమలత గారు,యూత్ నాయకులు ప్రతీష్ గారు,నీలం శేఖర్,ఎజాజ్,అఖిల్,రమేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కళాకారుడిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న రవీందర్ గౌడ్

**గూడూరు ఆగస్టు 15 మేజర్ న్యూస్ (సూర్య):**

వృత్తిపరంగా ఉత్తమ కళాకారుడిగా గాయకుడిగా ప్రశంస పత్రాన్ని అందుకున్న మెరుగు రవీందర్ గౌడ్ శుక్రవారం రోజున గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో వృత్తిపరంగా నైపుణ్యతను చూపించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాన్ని అందజేసే కార్యక్రమంలో గూడూరు మండలానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక కళాకారుడు ప్రభుత్వ కళాకారుడు మెరుగు రవీందర్ గౌడ్ డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో ప్రభుత్వం ద్వారా నిర్వహించబడే సంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని వృత్తిపరంగా నైపుణ్యాన్ని చూపినందుకు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ వీప్ డాక్టర్ రామచంద్రనాయక్ చేతుల మీదుగా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అడిషనల్ కలెక్టర్ ల సమక్షంలో మీరు రవీందర్ గౌడ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు, ఈ సందర్భంగా మెరుగు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తనకు 30 సంవత్సరాల కళారంగా అనుభవం ఉందని తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక పాటలు రచించి పాడడం జరిగిందని తన గురువు ముక్తవరపు సత్యనారాయణ వద్ద శిక్షణ పొందానని తనకు ఈ ప్రశంసా పత్రం రావడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.



## పెన్సిల్ పెయింట్ తో అద్భుత ప్రతిభ...

**గోవిందరావుపేట, ఆగస్టు 15 (మేజర్ న్యూస్ సూర్య)**

పసరా సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పత్తిపాక దయాకర్ కు పెన్సిల్ పెయింటర్ అంబాల మురళి సిఐ చిత్రపటాన్ని శుక్రవారం బహూకరించారు. శుక్రవారం సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన అంబాల మురళి తన ప్రతిభను వివరించడంతోపాటు సిఐ పై గౌరవంగా చిత్రపటాన్ని అంద జేసినట్టు తెలిపారు.



## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**పెద్దవంగర, ఆగస్టు 15, (సూర్య న్యూస్)**
79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో మహేందర్ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో వేణుమాధవ్ పతాకావిష్కరణ చేయగా, స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై క్రాంతి కిరణ్ జెండా ఎగురవేసి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లష్కర్ వివిధ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్దవంగర, ఆగస్టు 15, (సూర్య న్యూస్)**
79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దవంగర మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాపోలు శ్రీనివాస్, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, లయన్స్ సభ్యులు రవీందర్ రెడ్డి, జలగం సతీష్, ముత్తినేని శ్రీనివాస్, మొర్రిగాడుదుల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుమ్మరి రామ్మూర్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



### చిరస్మరణీయుడు శ్రీకాంతాచారి

**దేవరుప్పుల ఆగస్టు 15 మేజర్ న్యూస్ (సూర్య):**
దేవరుప్పుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మన స్వాతంత్ర్యం అనేది ఎందరో వీరుల బలిదానాలు, నేతల త్యాగాల ఫలం. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని వారు పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి జయంతిని పురస్కరించుకొని గొల్లపల్లి గ్రామ స్టేజి వద్ద శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. శ్రీకాంతాచారి ఉద్యమ స్ఫూర్తి, త్యాగం చిరస్మరణీయమన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీకాంతాచారి స్ఫూర్తితో స్వరాష్ట్ర అభ్యున్నతిలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు లింగాల రమేష్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనరసయ్య ఆలకుంట్ల యాదగిరి చిలిపురం సోమయ్య ఎండి కాసీమ్ మజార్ పాషా కూతాటి నరసింహులు తీగల సత్తయ్య బానోతు రాజన్న నాయక్ కొత్త జలంధర్ రెడ్డి అనంతోజు కృష్ణమూర్తి శీల తిరుమలేష్ తాటిపెల్లి మహేష్ బస్వ వెంకన్న దుబ్బాక రత్నాకర్ రెడ్డి కారుపోతుల బిక్షపతి మైదం జోగేశ్వర్ కోతి ప్రవీణ్ గండిపల్లి యాకయ్య తోటకూరి క్రిష్టయ్య లొడంగి వెంకటేశ్వర్లు మేకపోతుల నరసింహులు బోనగిరి యాకస్వామి గేమా నాయక్ దేవా నాయక్ రాజన్న నాయక్ చింత యాదగిరి చింత సోమయ్య వర్రె మధు ఎర్రయ్య గోపాల్ దాస్ మల్లేష్ గొడిశాల మల్లేష్ నక్క రమేష్ తోటకూరి దశరథ మడికొండ ఎల్లయ్య తోటకూరి రామచంద్రు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్ చింత పరశు రాములు మేడ విద్యాసాగర్ కత్తుల సుధాకర్ సులుగూరి మహేష్ రాజ్ కుమార్ ఆనంద్ తాళ్లపల్లి మహేష్ తీగల యాదగిరి బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు మధు గుండె రమేష్ నలుగూరి పరుశురాములు మేడ దయాకర్ కారుపోతుల గిరి ఆనంద్ వంగ అర్జున్ ఉప్పుల సామ్రాట్ జోగు కిరణ్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఆగస్టు 15):-**
జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జెండా కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆలేరు ఎమ్మెల్యే చీఫ్ విప్ బీర్లా ఆయిలయ్య మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి విచ్చేసి జెండా ఆవిష్కరించారు...ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బడికే ఇందిరా,జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు,ప్యాస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,వివిధ మండలాల నాయకులు,పట్టణ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,మాజీ కౌన్సిలర్లు మెడ శ్రీనివాస్, గాదేపాక రాంచందర్, బోట్ల శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్లు బోట్ల నర్సింగరావు, బుట్రెడ్డి శ్రీలత రెడ్డి, నామాల శ్రీనివాస్, బనోత్ బన్సి నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకరి శ్రీనివాస్ రెడ్డి,బక్క శ్రీనివాస్, బనుక ప్రభాకర్,రాంరెడ్డి,యాదగిరి, వివిధ వార్డుల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్,మహిళా కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరులకు ఘన సత్కారం

### - నారాయణపురం స్వాతంత్ర్య సమరయోధుడు భలేరావ్ కిషన్ రావుకు ప్రత్యేక గౌరవం

**రేగొండ, ఆగస్టు 15, మేజర్ న్యూస్ (సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, స్వాతంత్ర్యం కోసం పోరాడిన భూపాలపల్లి జిల్లా స్వాతంత్ర్య సమరయోధ వీరులకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఘన సత్కారం చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన, కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం, జిల్లాలోని స్వాతంత్ర్య సమరయోధులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రేగొండ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు భలేరావ్ కిషన్ రావు (94)కు అరుదైన గౌరవం దక్కింది. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పీ కిరణ్ ఖరేలు, కిషన్ రావుకు శాలువా కప్పి, బహుమతులు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు భలేరావ్ మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# చదువు నేర్పినబడికి చదువుకున్న విద్యార్థుల చేయూత

**నెల్లికుదురుఆగస్టు11మేజర్ న్యూస్ (సూర్య)**



అందరికీ ఆదర్శంగానిలిచేలా చదువునేర్పినబడికిచదువుకున్నవిద్యార్థులు చేయూత నందించడందఎంతోహర్షినియం. సూర్యకథనంప్రకారంమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోవిద్యను అభ్యసించిన 1964బి69 సంవత్సర విద్యార్థులువారి జీవితాలలోస్థిరపడి,2014 సంవత్సరంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకొనివారు విద్యనాభ్యసించిన బడికి ఏదైనాచేయాలనే ఉద్దేశంతో2014 సంవత్సరం నుండి2024 సంవత్సరంవరకు పదవతరగతిలోప్రథమ,ద్వితీయర్యాంకు వచ్చిన సుమారు నలుగురివిద్యార్థులకు పారితోషికం అందిస్తున్నారు.ప్రతి సంవ త్సరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించి రద్దు బాగున్నావ్ విద్యార్థులకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు.గత కొద్ది సంవత్సరాలుగా వారు అందిస్తున్న సహకారానికిపాఠశాల ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.సహకారం అందించేవారు ఉన్నంతవరకు ప్రతిభ ఉన్నవారుదానిని చాటుకోవడానికిఎంత దూరమైనా వెళ్తారని అన్నారు.



# ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న శంకర్



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 15):-**

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, జనగామ జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డు కార్యక్రమం ధర్మకంచ మినీ స్టేడియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట డిప్యూటీ ఎమ్మార్వో చుంచు.శంకర్ ఉత్తమ ఉద్యోగి అవార్డు ను జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్, డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపి (ఐపీఎస్) నితిన్ చేతుల మీదుగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డిప్యూటీ ఎంఆర్ఓ శంకర్ ఉద్యోగ బాధ్యతలలో అంకితభావంతో పనిచేస్తూ, ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తారని ప్రశంసించారు. చుంచు శంకర్ కృషి, సేవా భావం ఇతర ఉద్యోగులకు ఆదర్శమని పేర్కొన్నారు.వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, పోలీస్ శాఖ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బోనమెత్తిన శివసత్తులు

## శ్రావణ శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించిన: శివసత్తులు

## పోచమ్మ బోనాల శివాలూగిన ములుగు



**ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 15 (మేజర్ న్యూస్)**

ములుగు జిల్లా కేంద్రంలో శ్రావణ శుక్రవారం శివసత్తులు భారీ స్థాయిలో బోనం ఎత్తుకొని అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జక్కుల భవాని ఇంటి వద్ద ప్రత్యేక భోనాల పండుగ చేశారు. ఉదయం నుండి ఉపవాస దీక్ష చేస్తూ బోనాల పండుగ జరిపారు. శ్రావన మాస బోనాలకు బొట్టుపెట్టి ఆలంరించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో భాజా భజంత్రీల నడుమ వివర్స్ కాలనీ నుండి ములుగు పురవీధుల గుండా బోనంతో నృత్యాలు చేస్తూ పోషమ్మ తల్లి గుడికి బయలుదేరారు. నేడు నాలువగా శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ దేవికి అత్యంత ఇష్టమైన రోజు కావడం ఆమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పులిమేరలోకి దుష్టశక్తులు రాకుండా బొడ్రాయి (గ్రామ దేవతకు) పూజలు చేశారు. పట్టణ వాసులు, పిల్లాపాపలతో సుఖసంతోషాలతో, ఆర్థిక, వ్యాపార లావాదేవీలతో అభివృద్ధి చెందుతూ చల్లగా ఉండేలా చూడు తల్లీ అంటూ పోషమ్మ అమ్మవారిని వేడుకున్నారు. సుమారు రెండు గంటల పాటు శివసత్తులు పూనకాలతో జాతీయ రహదారిపై బోనంతో నృత్యాలు చేస్తూ పోచమ్మ తల్లికి పసుపు, కుంకుమ, చీర, సారలతో పాటు కల్లు శాకం, జుంతు బలి ఇచ్చి బోనం మొక్కులు సమర్పించుకున్నారు. సంస్కృతి, సాంప్రదాయానికి ప్రత్యేకగా శివసత్తుల బోనాలు కొనసాగాయి.నాలుగవ శ్రావణ శుక్రవారం లక్ష్మీ అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడం పోషమ్మ తల్లి బోనాలకు ప్రాధాన్యత చోటుచేసుకున్న రోజు కావడం వివిధ ప్రాంతాల నుంచి శివసత్తులు పోచమ్మ గుడి వద్దకు బారులు తీరారు. బోనాల పండుగ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షితులుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జక్కుల భవాని చౌదరి శివశక్తి బోనం, ట్రాన్స్ జెండర్ రాష్ట్ర అధ్యక్షురాలు లెజెండ్ ఓరుగంటి లైలా మలకమ్మ, గొల్లల యాకమ్మ చౌదరి, కక్కు కల్పనమ్మ, యానగందుల మొగిలి చౌదరి,బాబు నర్సయ్య,బొచ్చు శంకర్ చౌదరి, పుల్లా శైలేంధర్ చౌదరి, కక్కెర్ల రేణుక చాముండి, నెల్లికట్టె రమేష్, అంతుకురి నర్సయ్య, బొల్లా చందు, క్యాతరాజు శశి, దున్నపోతుల వంశీ, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న మండల ప్రణాళిక మరియు గణాంక అధికారి



**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 15, మేజర్ న్యూస్(సూర్య):**

79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాద్ జిల్లాలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి అవార్డులను ప్రధానం చేశారు. స్థానిక కలెక్టరేట్ ప్రణాళిక శాఖ స్టాటిస్టికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న చింత భాగ్యశ్రీ మహబూబాబాద్ మండలంలో ఉత్తమ్ ఉద్యోగ ఎంపిక ఐన సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ ముఖ్య అతిథి ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్ మరియు మహబూబాబాద్ ఇంచార్జ్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.



## ఆర్య నగర్ లో ఘనంగా నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవం



**కాజీపేట ఆగస్టు 15 మేజర్ న్యూస్ (సూర్య)**

హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని 63వ డివిజన్ ఆర్య నగర్ లో భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాలనీ పెద్దమనిషి వేద ప్రకాష్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ఎంతో గొప్పగా పండగ వాతావరణం లో ప్రజలందరూ నిర్వహించుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మన ఆర్య నగర్ ప్రజల అందరి సమక్షంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించినందుకు చాలా సంతోషంగా ఉంది, భారతదేశం గొప్ప దేశమని, దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ల పూర్తి చేసుకొని 79వ యేట అడుగు పెట్టామని. ఈ సందర్భంగా దేశ ప్రజలకు మరియు జిల్లా, మండల, ఆర్య నగర్ కాలనీ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొదిరిపాక సత్యనారాయణ, కొదిరిపాక రఘు, సతీష్ కుమార్, తిరునగరి నరసింహస్వామి, రావుల దయాసాగర్, దశరథం, పృధ్వి, ధ్రువ, నర్రా వీరాంజనేయులు, థ్రయాన్స్ కౌశిక్, సూర్యనారాయణ, సరిత, మంజుల కొదిరిపాక, లావణ్య, బొడ్డు రేణుక, హన్సిక త్రయాన్షి, తిరుమల, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

# 79 వ స్వతంత్ర్ర దినోత్సవ వేడుకలు



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 15):-**
ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ట్రస్ట్ భవనం వద్ద జాతీయ జెండాను డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు జెండా ఎగురవేసి పెద్దలు అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ గీతాలపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే జనగామ జిల్లాకు ఒక ప్రాముఖ్యత ఉందని జనగామ జిల్లాలో 12 మండలాలు 11 మండలాలు ఎలక్షన్ ఘనంగా నిర్వహించి ప్రమాణ స్వీకారాలు చేయడం జరిగిందని అలాగే ఇంతవరకు గతంలో 1200 మంది సభ్యత్వాలు ఉండేవని అవి ఇప్పుడు కొత్తగా 1400 సభ్యత్వాలు అనగా మొత్తం 2600 సభ్యత్వాలు చేయడం జరిగిందని తెలపడం జరిగింది. ఈ మధ్యలోనే మిగిలిన మండలం జనగామ మండలం కూడా ఎలక్షన్లు పెట్టి మొత్తం జిల్లా మొత్తం ఎలక్షన్లు అయినట్టుగా ప్రకటిస్తారని తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోపయ్య , ఛాంబర్ అధ్యక్షులు పోకల లింగయ్య , మాజీ ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు మహంకాళి హరిచంద్రగుప్త జిల్లా కోశాధికారి బెజిగం బిక్షపతి జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు, రామినీ రాజేశ్వర్, రీజన్ చైర్మన్ పడకంటి రవీందర్, పట్టణ యూత్ అధ్యక్షులు ఐతా శ్రీకాంత్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మంజునాథ్, గోడుశాల శివరామకృష్ణ కందుకూరి కైలాసం, శ్రీనివాసు, అల్లాడి ప్రభాకర్ రేణిగుంట కృష్ణ లగిశెట్టి వీరలింగం వెంకటేశ్వర్లు పూల్లూరు శ్రీనివాస్, తెరల నరసింహ రాములు, తదితరులు,

## ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రధానం



**భీమదేవరపల్లి, ఆగస్టు 15 (మేజర్ న్యూస్ సూర్య):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలువురు ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఉత్తమ ఉద్యోగుల అవార్డులు దక్కాయి. భీమదేవరపల్లి మండల ఏపీవో గా పనిచేస్తున్న కుమారస్వామి, ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న కృష్ణకాంత్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్నారు. విధి నిర్వహణను అంకితభావంతో పనిచేసే అధికారులు, మండల ప్రజల మన్ననలు పొందారు. ఆయా శాఖలలో వారు చేస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ సేవా అవార్డులను అందించింది. వీరిని మండల ప్రజలు, పలువురు అభినందించారు.

## ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రధానం

**భీమదేవరపల్లి, ఆగస్టు 15 (మేజర్ న్యూస్ సూర్య):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలువురు ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఉత్తమ ఉద్యోగుల అవార్డులు దక్కాయి. భీమదేవరపల్లి మండల ఏపీవో గా పనిచేస్తున్న కుమారస్వామి, ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న కృష్ణకాంత్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్నారు. విధి నిర్వహణను అంకితభావంతో పనిచేసే అధికారులు, మండల ప్రజల మన్ననలు పొందారు. ఆయా శాఖలలో వారు చేస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ సేవా అవార్డులను అందించింది. వీరిని మండల ప్రజలు, పలువురు అభినందించారు.



## మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తరిగొప్పుల ఆగస్టు 15 మేజర్ న్యూస్ సూర్య**



తరిగొప్పుల మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి ప్రభుత్వ పాఠశాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు వివిధ పార్టీల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు తహసిల్దార్ కార్యాలయంలో తాహాసిల్దార్ మైపాల్ రెడ్డి పోలీస్ స్టేషన్లో శ్రీదేవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు కస్తూర్బా గాంధీ విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ సునీత పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఆవిష్కరించారు వారు మాట్లాడుతూ ఎందరో గొప్ప గొప్ప మహనీయుల త్యాగాలు చేయడం వలనే స్వాతంత్రం సిద్ధించిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు గిరిజన బాలుర వసతి గృహంలో తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు మహిళా సంఘాలు ఆటో యూనియన్ హమాలీ యూనియన్ ట్రాక్టర్ యూనియన్ కుల సంఘాల నాయకులు సభ్యులు పాల్గొని జెండాను

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నడికుడ ఆగస్టు 15 మేజర్ న్యూస్ సూర్య**



నడికుడ మండలం తోపాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలలు యువజన సంఘాలు వివిధ రాజకీయ పార్టీల నేతలు 79వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు టిఆర్ఎస్ ఆధ్వర్యంలోనడికూడ మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు)గారు జాతీయ పతాకావిష్కరణ చేసి జాతీయ గీలాపానా చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి గారు, బిఆర్ఎస్ మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఎగిరిన త్రివర్ణ పతాకం

**ఇనుగుర్తి, ఆగస్టు 15, మేజర్ న్యూస్ (సూర్య):**
79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇనుగుర్తి మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం ఎదుట తాహసిల్దార్ టీ.తరంగిణి,ఎంపీడీవో కార్యాలయం ఎదుట మహబూబాబాద్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ జంగా రూపా రాణి, గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఎంపీడీవో గురిజాల హరిప్రసాద్, అటవీ క్షేత్ర అధికారి కార్యాలయం ఎదుట ఎఫ్ఆర్ఓ విజయలక్ష్మి, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ జయ శ్రీ, రైతు వేదిక ముందు వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట వైద్యాధికారి సురేష్, ప్రాథమిక పశు వైద్య కేంద్రం ఎదుట వైద్యాధికారి రవీందర్ మరియు పెద్ద బస్టాండ్ వద్ద వివిధ సంఘాల, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, అధికారులు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఫలితాలు సామాన్యుడికి అందిన రోజే నిజమైన స్వాతంత్ర్యం

## బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్‌జీ ఆగస్టు 15,మేజర్ న్యూస్ సూర్య**

ఎందరెందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వరంగల్ కొత్తవాడ లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం సర్దార్ భగత్ సింగ్ లాంటి యువకిశోరాలు ఉరికంబా లెక్కారని, అనేకమంది స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలర్పించారని అశేష త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర్య ఫలితాలు 78 ఏళ్ల తర్వాత కూడా సామాన్యులకు ఆమడ దూరంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న పెట్టుబడిదారీ విధానాల వలన మనుషుల మధ్య ఆర్థిక అంతరాలు అంతులేకుండా పెరుగుతున్నాయని బలిసినోడు తెగ బలిసి లక్షల కోట్లకుఅధిపతులవుతుంటే కష్టపడి సంపద సృష్టించే కష్టజీవులు కడు పేదరికంలో జీవించే దుస్థితినెలకొన్నదన్నారు. అన్ని రంగాల్లో అవినీతి దోపిడి విలయ తాండవ మాడుతున్నదని నిరుద్యోగము అధిక ధరలు అంతులేకుండా పెరిగాయన్నారు. కులోన్మాదం, మతోన్మాదం పెచ్చరిల్లి దేశఐక్యతకుభంగంవాటిల్లుతున్నదన్నారు. ఈ విపత్కర పరిస్థితులలో ఆనాటి స్వాతంత్ర సమరయోధులు అందించిన పోరాటాల స్ఫూర్తితో సమాజంలోని సకల రుగ్మతలపై పోరాడేందుకు స్వాతంత్ర్య ఫలితాలు సామాన్యులకు దక్కేందుకు నేటి యువతరం మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో లింగబత్తిని శంకర్, ఎండి అక్బర్, మనుబోతుల కుమార్ ,సామల రవి,శంకరయ్య, బొద్దుల బిక్షపతి, ఆడెపు దేవేందర్, జహంగీర్, రాజేంద్రచారి ,రమా, లక్ష్మీ, పుణ్యవతి, పద్మ , రమ్య, రాణి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పారితోషకం అందజేత

**తరిగొప్పుల ఆగస్టు 15 మేజర్ న్యూస్ సూర్య**




2024- 25 వ సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ మరియు ద్వితీయ స్థానాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన ప్రొఫెసర్ రామిడాల రామానుజన్ తరపున ప్రధాన ఉపాధ్యాయులు రవీందర్ విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పారితోషకాన్ని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అందించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఆలేటి అఖిల్ తేజ నేల కంటి కీర్తన భూక్యాచరణ్ ఏదునూరి శ్రీజలకు 6000 పారితోషకాన్ని అందుకున్నారు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రమశిక్షణతో కూడిన విద్య

## విద్యార్థులకు టై బెల్ట్ ఐడి కార్డులు అందజేసిన వంగ అర్జున్




**దేవరుప్పుల ఆగస్టు 15 మేజర్ న్యూస్ (సూర్య):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు వంగ అర్జున్ పేర్కొన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు వంగ అర్జున్ చిన్నమడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 230 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో టై, బెల్ట్, ఐడి కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని, నేడు ప్రతి పరీక్షల్లో వారు సత్తా చాటుతున్నారని గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించడానికి దాతలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ కళావతి ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు వంగ అర్జున్ సేవలను కొనియాడుతూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు మైదం జోగేశ్వర్ వంగ దశరథ మడికొండ కృష్ణ నవయుగ యూత్ సభ్యులు మహేష్ రంజిత్ చంద్రశేఖర్ రాము అంజి కరుణాకర్ ఉదయ్ రాజు రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కేసముద్రం,ఆగస్టు 15:**

కేసముద్రం మున్సిపాలిటీ తో పాటు కేసముద్రం మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.వివేక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో క్రాంతి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, కేసముద్రం పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ మురళీధర్ రాజ్, మండల విద్యా వనరుల కేంద్రం నందు ఎంఈఓ కాలేరు యాదగిరి, పాలిటెక్నిక్ కళాశాల నందు ఇంచార్జి ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి,మహాత్మా గాంధీ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, జ్యోతిబాపూలే సెంటర్ వద్ద బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్, ఎల్ హెచ్పీఎస్ జండా గద్దె వద్ద ఎల్ హెచ్పీఎస్ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, అంబేద్కర్ సెంటర్ వద్ద ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు జెల్లంపల్లి శ్రీను, గ్రంథాలయం వద్ద గ్రంథాలయ మాజీ చైర్మన్ మహమ్మద్ అయూబ్ ఖాన్, లయన్స్ క్లబ్ భవన్ లో లయన్స్ కార్యదర్శి డాక్టర్ మోహన్ నాయక్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలలో జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, ఆయా పార్టీల నాయకులు మ్రి రంగారావు, గుగులోత్ దస్రూ నాయక్, బండారు దయాకర్, రావుల శ్రీనాథ్ రెడ్డి, ముత్యాల శివకుమార్, తేరాల శ్రీనివాస్,వోలం శ్రీనివాస్, చిదురాల వసంతరావు,నీలం దుర్గేష్,గుగులోత్ వీరు నాయక్, కమటం శ్రీనివాస్, నల్ల కిరణ్ కుమార్, బానోత్ చిన్న వెంకన్న, అల్లం గణేష్, తోట అఖిల్, బానోత్ బాలు నాయక్,బోగోజు నాగేశ్వర చారి,గాంతి వెంకట్ రెడ్డి, రామడుగు వెంకటాచారి, జున్నుతుల దేవేందర్ రెడ్డి,మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు, గోపాల మల్లారెడ్డి,ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ వెన్ను బిక్షపతి,మెసెంజర్ బిక్షపతి, సింగని ప్రభాకర్, చెడుపల్లి ఎలేందర్, చాగంటి కిషన్, కంచ వెంకన్న, మహమ్మద్ తాజుద్దీన్, మహమ్మద్ నవాజ్, మహమ్మద్ రఫీ, బనిశెట్టి వెంకటేష్, గుల్లేపల్లి రాజేష్,సుందర్ వెంకన్న తో పాటు పలువురు అధికారులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.





# ఘనంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నడికుడ ఆగస్టు 15 మేజర్ న్యూస్ సూర్య**



నడికుడ మండలం వరి కోలు గ్రామంలో వరంగల్ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక గ్రామ సచివాలయం ఆవరణలో టిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు దైగా రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నడికుడ వైస్ ఎంపీపీ తో పాటు ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి మాట్లాడుతూ వరి కోలు ముద్దుబిడ్డ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గ్రామంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జిల్లాలోని ఆదర్శ గ్రామంగా పేరు వచ్చేలా కృషి చేశారని అన్నారు. ఏ గ్రామంలో లేని విధంగా 120 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి పూర్తి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించేందుకు ప్రభుత్వ స్థలం లేకపోవడం దాతలు ముందుకు రాకపోవడంతో తన సొంత ఖర్చులతో భూమి కొను గోలు చేసి గతంలో జిల్లా కలెక్టర్ కు విరాళంగా అందజేశాడు అని గుర్తు చేశారు. మహిళలు తమ కాళ్ల పై నిలబడే విధంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా కుట్టుమిషన్లు అందించాలని కొనియాడారు. గ్రామంలో ప్రతి వాడలో సీసీ రోడ్లు ఆధునిక సౌకర్యాలతో గ్రామ సచివాలయం కమ్యూనిటీ హాల్ నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం సైకిల్ యాత్ర.

**నడికుడ ఆగస్టు 15 మేజర్ న్యూస్ సూర్య**

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ స్వగ్రామమైన హసన్ పర్తి నుండి సైకిల్ పై ప్రయాణమై ఎర్రగట్టుగుట్ట, పెంబర్తి, నాగారం, అంబాల, గునిపర్తి, శనిగరం, గుంటూరుపల్లి, గోపాల్ పురం, బత్తివానిపల్లి నుండి చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు చేరుకోవడం జరిగింది. చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు చేరుకోగానే మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు అచ్చ సుదర్శన్ కు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ సైకిల్ పై రావడానికి ప్రత్యేకమైన కారణం అంటూ ఏమీ లేదని పర్యావరణ పరిరక్షణ ఆరోగ్య పరిరక్షణ అందరి బాధ్యత అని తెలియజేస్తూ నేడు గ్రామాల వరకు విస్తరించిన డ్రగ్స్ వాడకం ఉపాధ్యాయులను కలవర పెడుతుందని, భవిష్యత్తు తెలంగాణ యువత వల్లనే ఆవిష్కృతం అవతుందని అలాంటి యువత డ్రగ్స్ కు బానిసై వారి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, నేరాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండడమే కాకుండా అలాంటి అలవాట్లు ఉన్న వారిని మాన్పించడానికి మరియు చట్టానికి సహకరించి డ్రగ్స్ నిర్మూలించడానికి దోహదపడాలని తెలియజేశారు.




# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**పాలకుర్తి ఆగస్టు 15(మేజర్ న్యూస్ సూర్య):** పాలకుర్తి మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు మనకందించిన ఈ స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత.త్యాగం చేసిన వీరులను స్మరించుకోవడం మాత్రమే కాదు, వారి కలల భారతాన్ని నిర్మించడం మన కర్తవ్యము.మన దేశభక్తి మాటల్లో కాకుండా మన కృషిలో ప్రతిబింబించాలని ఈ సందర్భంగా మండలంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీల్లో, ప్రైవేట్ సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ముందుగా తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగేశ్వర చారీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ ,పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో సీఐ జానకి రామ్ రెడ్డి ఎంఆర్సి లో ఎంఈఓ పోతుగంటి నర్సయ్య,పాలకుర్తి కో-ఆపరేటివ్ బ్యాంక్ లో సంఘం చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి,పాలకుర్తి శ్రీ సోమేశ్వర ఆలయంలో ఈవో సల్వాది మోహన్ బాబు, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఎస్ నవీన,పాలకుర్తి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభ రాణి, మండల పశు వైద్యశాలలో డా.అశోక్ రెడ్డి,ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి లో డా. పరమేశ్వరి,పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. సిద్దార్థ్ రెడ్డి, అదేవిధంగా పాలకుర్తి చాకలి ఐలమ్మ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ భూక్యా మంజుల,కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, భారత రాష్ట్ర సమితి మండల కార్యాలయంలో అధ్యక్షుడు పసునూరి నవీన్, భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో అధ్యక్షుడు మారం రవికుమార్, పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గూడూరు లెనిన్, పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షుడు ప్రసాద్, అవొపా మండల అధ్యక్షుడు బోనగిరి కృష్ణమూర్తి,మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, మండలంలో అన్ని ఉన్నత పాఠశాలలో, ప్రైమరీ స్కూల్లో, సోమేశ్వర ఆటో యూనియన్, వివిధ కార్మిక సంఘ భవనాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేశారు. సమాజానికి ఉపయోగపడే ప్రతి చిన్న ప్రయత్నం దేశాభివృద్ధికి తోడ్పడుతుందని, సేవా భావమే నిజమైన దేశసేవ అని పేర్కొన్నారు.జెండా ఎగురుతుంది, గాలి వీస్తుంది%ొ% కానీ దాని వెనుక దాగి ఉన్నది వేలాది వీరుల రక్తం, చెమట, త్యాగం. ఆ త్యాగం వ్యర్థం కాకుండా మనం జీవించాలి అని ప్రేరణాత్మకంగా అన్నారు.ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితం గానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తులు చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయానికి స్టీల్ సామాగ్రి అందజేత

**భీమదేవరపల్లి, ఆగస్టు 15 (మేజర్ న్యూస్ సూర్య):**



హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్లాస్టిక్ ను నివారించాలనే ఆలోచనతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన తండ్రి కీ. శే పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ లను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వీరన్న ఆలయానికి స్టీల్ సామాగ్రి ని అందజేశారు. ఆలయంలో నిత్యం జరిగే అన్నదాన కార్యక్రమాలకు ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ఇతర ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా భక్తుల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఆలయ ఈవో కిషన్ రావు కు స్టీల్ సామాగ్రి ని అందించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత సమాజం కోసం తమ వంతు కృషి చేస్తామని ఆలయ ఈవో, అర్చకులు, సిబ్బంది పేర్కొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**భీమదేవరపల్లి, ఆగస్టు 15(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీల్లో, ప్రైవేట్ సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ముందుగా తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రాజేష్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం, ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సాయిబాబు, వంగర పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ దివ్య, ఎంఆర్సి లో ఎంఈఓ సునీత రాణి, భరతమాత మండల సమాఖ్య లో ఏపీఎం వేణు, ముల్కనూర్ రైతు వేదికలో ఏవో పద్మ, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ స్వరూప, ముల్కనూర్ కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ లో సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో ఈవో కిషన్ రావు, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఎస్ ఓ జ్యోతి, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ కిషన్, ఇంజనీరింగ్ కార్యాలయంలో డి ఈ శిరీష, ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, మండల పశు వైద్యశాలలో డా. రఘుబాబు, డా. మాలతి, వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి లో డా. రెహమాన్, ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. ప్రదీప్ రెడ్డి, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, వీరభద్ర ఆటో యూనియన్, వివిధ కార్మిక సంఘ భవనాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేశారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితం గానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తులు చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసలు



**దేవరుప్పుల ఆగస్టు 15 మేజర్ న్యూస్ (సూర్య):** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దేవరు ప్పుల ఎస్సై సృజన్ కుమార్ ఉత్తమ పోలీస్ అవార్డు అందు కున్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరి ంచుకొని జనగామ జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఎస్సై సృజన్ కుమార్ ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రత పర్యవేక్షణలో ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్న ఎస్సై సృజన్ కుమార్ ను వారు అభినందించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో విధులు నిర్వహించి ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్న ఎస్సై సృజన్ కుమార్ కు పలువురు అధికారులు, ప్రజాప్రతి నిధులు, సహచర ఉద్యోగులు, స్థాని కులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# జనగామ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డ్స్ ప్రధానం



**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఆగస్టు 15) :-** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డ్స్ అందించగా 20 సంవత్సరాల నుండి జనగామ మున్సిపాలిటీ మెప్మా డిపార్ట్మెంట్లో పనిచేస్తూ ఈ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో. మున్సిపల్ మెప్మా %జూ% షాహిన్ సుల్తానా కి జనగామ కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయ్ ఉత్తమఉద్యోగి అవార్డు తీసుకోవడం జరిగింది

మా యొక్క పనిని గుర్తించి అవార్డు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని షాహిన్ సుల్తానా అన్నారు

## జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగులకు అవార్డు

**ఇనుగుర్తి, ఆగస్టు 15, మేజర్ న్యూస్ (సూర్య):**



ప్రజలకు ఉత్తమ సేవలను అందించినందుకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఇనుగుర్తి మండలం నుండి అయ్యగారి పల్లి పంచాయతీ కార్యదర్శి బొమ్మెర వాణి మరియు విద్యుత్ విభాగం నుండి లైన్మెన్ యశ్వంత్ కు ప్రభుత్వ విప్ డాక్టర్ రామ్ చంద్రు నాయక్ మరియు ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో చేతులమీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగి అవార్డులను అందుకున్నారు.

## మోడీ జేబులో బానిసగా ఎన్నికల కమిషన్

**గూడూరు ఆగస్టు 15 మేజర్ న్యూస్( సూర్య):**




మోడీ జేబులో బానిసగా ఎన్నికల కమిషన్ అందుకనే మూడోసారి బిజెపి గెలుపు సాధించారని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి అన్నారు శుక్రవారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ దేశంలో ఎన్నికల కమిషన్ మోడీ తొత్తుగా మారిందని అందుకే ఎక్కువ రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని అన్నారు మూడవసారి అధికారంలోనికి రావడానికి ఎన్నికల కమిషన్ ప్రధాన కారణమని అన్నారు ఎన్నికల కమిషన్ విధులను మోడీ దుర్వినియోగం చేస్తున్నాడని ఇటీవల బీహార్ రాష్ట్రంలో లక్షల ఓట్లు గల్లంతవ్వడం దానికి నిదర్శనమే అన్నారు ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 21 22 మేడ్చల్ లో జరుగుతున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ గూడూరు మండల కన్వీనర్ మాలోతు రవీందర్ నాయక్ నరేష్ పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గూడూరు ఆగస్టు 15 మేజర్ న్యూస్ (సూర్య):**



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శు క్రవారం రోజున గణతంత్ర దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ నిమ్మతోట నాగభవాని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ చాక్లెట్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ టి ఓ రఫీ డిప్యూటీ తహసిల్దార్ కోమల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టె వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ మాజీ జెడ్పిటిసి మహమ్మద్ ఖాసిం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బారాస నాయకులు అధికారులు పాల్గొన్నారు.

